కొత్త ఏడాదిలో అభివృద్ధి పరుగు

- ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్, రోడ్ల పనులు వేగవంతం
- 'ఆంధ్రజ్యోతి'తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సెంటర్‌స్ప్రెడ్‌లో

ఆంధ్రజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం 16
సోమవారం
1 జనవరి
2018

అమ్మను మించి దైవమున్నదా..

8 95 ఏళ్లపడిలో ఉన్న తల్లికి

134రకాల పుష్పాలతో పాద పూజ

తల్లాడ, డిసెంబరు 31: తల్లిదండ్రులను వృద్ధాప్య దశలో కనికరం లేకుండా వదిలేస్తున్న ప్రస్తుత తరుణంలో ఇందుకు భిన్నంగా తన మాతృమూర్తికి పాద పుష్పాభిషేక కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించాడో కుమారుడు. 95 ఏళ్ల వయస్సులో ఉన్న తల్లికి 134రకాల పుష్పాలతో పాదపుష్పాభిషేకం చేశాడు. ఈ అరుదైన కార్యక్రమానికి ఖమ్మం జిల్లాలోని తల్లాడ వేదిక అయింది. దారా సుబ్బమ్మకు కుమారుడు దారా విష్ణుమోహన్‌రావు పాదపుష్పాభిషేకం చేశారు. 134రకాల పుష్పాలను సేకరించి వాటితో తల్లి సుబ్బమ్మకు పాద పుష్పాభిషేకం నిర్వహించారు. వందలాదిగా తరలివచ్చిన బంధుమిత్రుల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పాదపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తల్లి సుబ్బమ్మకు పాదపుష్పాభిషేకం చేస్తున్న విష్ణుమోహన్‌రావు దంపతులు

పండుగ అడ్వాన్సునిచ్చే 167జీవో..

బోనకల్, డిసెంబరు 31: ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ మంజూరు చేసేందుకు ఇటీవల జారీచేసిన జీవో 167 (20-09-2017) ప్రకారం వేతన స్కేల్ 26600-77030 లేదా అంతకన్నా తక్కువ స్కేల్ ఉన్న ఉద్యోగులకు రూ.7500, నాల్గో తరగతి ఉద్యోగులకు రూ.5000 తీసుకోవచ్చు. ఉద్యోగి మరణించిన సందర్భంలో సీపీఎస్ డబ్బులను తీసుకోవడానికి 103-జీడీ ఫారంలో సంబంధిత పత్రాలు జతపరచాలి. చివరి నెల చందా చెల్లించిన డీడీవో ద్వారా ట్రెజరీ అధికారులు ద్వారా పీఆర్‌ఏ ముంబైకి పంపితే బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమవుతాయి. ఉపాధ్యాయులకు ఒకరోజు కూడా మెడికల్ లీవ్ మంజూరు చేయవచ్చు. ఏపీ ఎల్ఆర్-1993 రూల్స్ 13, 15బీ ప్రకారం వైద్య కారణాలపై కమ్యూటెడ్ సెలవు లేదా అర్ధవేతన సెలవు ఒక్కరోజు కూడా మంజూరు చేయవచ్చు. కనీస పరిమితి లేదు.



వ్యాపారంలో స్థిరపడాలనుకున్నా

8 సృజన్‌కుమార్, సబ్‌రిజిస్ట్రార్, ఖమ్మం

ఇంటర్వ్యూ

● ఖమ్మం మామిళ్లగూడెం



‘ వ్యాపారంలో స్థిరపడాలనుకున్నా.. కానీ నాన్న మరణంతో ఊహించని విధంగా ఉద్యోగంలో చేరా.. మధ్యతరగతి కుటుంబం కావడంతో చిన్నతనం నుంచే ఎన్నోఇబ్బందులను ఎదుర్కొన్నా..’ అంటూ తన జీవిత విశేషాలను ‘ఆంధ్రజ్యోతి’తో పంచుకున్నారు ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ దామెర సృజన్ కుమార్. అందరితో కలివిడిగా ఉండే సృజన్‌కుమార్ స్వగతం మీకోసం..

మాది మధ్యతరగతి కుటుంబం

వరంగల్ జిల్లా హన్మకొండకు చెందిన వాణ్ని. అమ్మ నిర్మల, నాన్న డీపీ రాజు. నాన్న రిజిస్ట్రేషన్ శాఖలో రిజిస్ట్రార్‌గా పనిచేసేవారు. ఒకటో తరగతి నుంచి నేను ప్రభుత్వ పాఠశాలలో చదివా. బీఎస్సీ డిగ్రీ క్యాంపస్‌లో చదివా. చదువులో ముందుండే వాణ్ని.

నాన్న మరణం తీరని లోటు

వాస్తవానికి నేను వ్యాపారంలో స్థిరపడాలని అనుకున్నా. నాన్న డీపీ రాజు 2005లో అకాల మరణం చెందారు. దీంతో నేను కారుణ్యనియామకం కింద ఉద్యోగంలో చేరాల్సి వచ్చింది. ఆయన మరణం మాకుటుంబానికి తీరని లోటయ్యింది. ఆ తర్వాత నుంచి నా కుటుంబ భారంఅంతా మోయాల్సి వచ్చింది. చెల్లి, తమ్ముడిని నేనే చదివించా.

నాన్నే నాకు ప్రోత్సాహం

నాన్న ఉద్యోగం చేస్తూనే నాపై ఎక్కువగా శ్రద్ధపెట్టేవారు. ఆయన ప్రోత్సాహంతోనే చదువులోనూ రాణించా.. వ్యాపారంలో సెటిల్ అవుదామనుకున్నా. కానీ ఆయన చనిపోయి నాకు వెలుగునిచ్చారు. ఆయన అడుగుజాడల్లోనే నడుస్తా. చదువుకునే రోజుల్లో ప్రభాకరన్ అనే మాస్టారు నాకు ప్రోత్సాహాన్నిచ్చేవారు. బిజినెస్ మెళకువలు.. సమాజంలో ఎలా రాణించాలన్న విషయాలను విశదీకరించి చెప్పేవారు... ఆయన మాటలే నేడు నాకు మార్గదర్శకంగా ఉన్నాయి..

మాది పెద్దలు కుదిర్చిన పెళ్లే

నాన్న చనిపోవడం.. ఉద్యోగం రావడంతో పెద్దలు కుదిర్చిన అమ్మాయితోనే 2006లో పెళ్లయ్యింది. నా భార్య పేరు మేఘన. ఉద్యోగ రీత్యా నిత్యం బిజీగా, టెన్షన్‌గా ఉండే పరిస్థితి మాది. అందుకే పిల్లల బాధ్యత అంతా నాభార్యే చూసుకుంటుంది. ఆమె ప్రోత్సాహం కూడా నాకు వెన్నుతట్టినట్లు ఉంటుంది. ఇద్దరు పిల్లలు. వారికి కూడా సామాజిక అంశాలు, సమాజంలో పరిస్థితులపై నిత్యం అవగాహన కల్పిస్తుంటాం. మానవ సేవే మాధవ సేవ. తోటివారికి సాయం చేస్తే దేవుడిని సాయం చేసినట్లే.

సాగర్ ఆయకట్టులో..

పాలవెల్లువ



8 ఆదర్శంగా నిలుస్తున్న పల్లెలు

8 ప్రతి ఇంట్లో పాల ఉత్పత్తిదారులే..!

8 పంటలతో పాటు పాడిపైనే రైతుల మక్కువ

8 రోజుకు వెయ్యి లీటర్లకు పైగా ఉత్పత్తి

8 ప్రభుత్వ, ప్రయివేటు డెయిరీలకు సరఫరా

● కూసుమంచి, డిసెంబరు 31

పచ్చని పొలాలు.. పాడిపంటలు.. గలగలా పారే సెలయేర్లు.. ఈపేర్లు వింటే గుర్తుకు వచ్చేది పల్లెలు. అయితే ఈపల్లెలలో విరివిగా లభించే చిక్కటి పాలు. పెరుగు. వెన్న ఇప్పుడు మచ్చుకైనా కనిపించడం లేదు. గేదెలు, ఆవుల పెంపకం ఆర్థికంగా భారం కావడంతో పూర్తిగా తగ్గిపోయింది. ఏఊరుకు వెళ్లినా పాలపాకెట్టు, రెడీమేడ్ పెరుగు పాకెట్లు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సాగర్ ఆయకట్టు పల్లెలు ఇందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. ప్రతీ ఇంట్లో గేదెలు పెంచుతున్నారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై ఎక్కువగా మక్కువ చూపుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు డెయిరీలు ఈగ్రామాల నుంచి ఉద యం, సాయంత్రం సుమారు వెయ్యి లీటర్ల పాలు సేకరిస్తుండటం విశేషం.

ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలోని జక్కేపల్లి, పెరికశింగారం, రాజుపేట, ఈశ్వరమాధారం, మల్లాయిగూడెం, గోరీలపాడుతండ, గట్టుసింగారం గ్రామాలలో సుమారు 900 గడపలుంటాయి. ఈగ్రామాల చుట్టు సాగర్ ప్రధానకాల్వ, పాలేరు పాతకాల్వ ఉండటంతో నిత్యం కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. దీంతో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుంటారు. నీటి సదుపాయం ఉండటంతో స్థానిక రైతులు వరి, చెరుకు పంటలు సాగు చేస్తుంటారు. మొదటినుంచి పాల ఉత్పత్తితో పాటు వ్యవసాయం ఆధారపడి జీవిస్తుంటారు. దాదాపు 75శాతం మంది ఇళ్లలో పాడిపశువులు ఉన్నాయి. ప్రతిఇంట్లో కనీసం నాలుగైదు గేదెలుంటాయి. ఒక్కోఇంట్లో ప్రతిరోజు కనీసం ఐదు లీటర్ల వరకు పాల ఉత్పత్తి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.



డెయిరీ కేంద్రంలో పాలు అందజేస్తున్న మహిళ

కృషి

పాడితో అదనపు ఆదాయం

ఈ గ్రామాలలో వరి, చెరకు పంటలు ప్రధానంగా పండిస్తుంటారు. దీంతో వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలోనే పశువులను తమవెంట తోలుకెళుతుంటారు. మరికొందరు ఇంట్లోనే కట్టేసుకుని మేత వేస్తుంటారు. వరిసాగు చేస్తుండటంతో గేదెలకు కావాల్సిన గడ్డి కొనాల్సిన పనిఉండదు. తవుడు మాత్రం కొనుగోలు చేస్తుంటారు. దీనికి క్వింటాల్‌కు సుమారు రు.2000 ఖర్చు అవుతుందని రైతులు వివరించారు. మొత్తంగా రెండు గేదెలున్న రైతు అన్ని ఖర్చులు పోను నెలకు రూ. ఆరు వేలకు పైగా ఆదాయం ఉంటుందని వివరించారు. గౌడి గేదెలు ఉన్న రైతులకు ఇంకా ఎక్కువ ఆదాయం ఉందని చెపుతున్నారు.

నాణ్యతను బట్టి ధర

ఈపల్లెలలో విజయ డెయిరీతో పాటు ఐదు ప్రైవేటు డైరీలు రైతులనుంచి నిత్యం పాలను సేకరిస్తుంటాయి. స్థానికంగా రు.40లకు విక్రయిస్తుండగా, డెయిరీకి మాత్రం పాలలోని నాణ్యతను బట్టి ధర లభిస్తుంది. లీటరు 10శాతంఫ్యాట్ పాలకు రు.58, ఏడు శాతం ఫ్యాట్ పాలకు రు.43 ధర లభిస్తుందని రైతులు చెబుతున్నారు. మొత్తంగా పాలకు సాగర్ ఆయకుట్టు పల్లెలు కేరాఫ్‌గా నిలిచాయి.

ప్రభుత్వ ప్రోత్సాహం

సాగర్ ఆయకట్టు పల్లెలలో రైతుల ఆసక్తిని గమనించిన విజయడెయిరీ రైతులను ప్రోత్సహిస్తోంది. పాల ఉత్పత్తులను పెంచేందుకు దాణా బస్తాలు, రుణ సదుపాయంపై పశువులను అందించింది. గత కొన్నాళ్లుగా ఎటువంటి దాణా సరఫరా చేయడం లేదని, సబ్సిడీలు అందించడం లేదని రైతులు, డెయిరీ నిర్వాహకులు వాపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడ రైతుల ఆసక్తిని గమనించి గేదెలను రాయితీపై అందించాలని కోరుతున్నారు. పెద్దఎత్తున పాలను సరఫరా చేస్తున్నందున అందుకు అవసరమైన సహకారాన్ని అందించాలని కోరుతున్నారు.



పాలు సేకరిస్తున్న దృశ్యం



కేంద్రంలో పాలు విక్రయిస్తున్న రైతు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
భద్రాద్రి
కొత్తగూడెం
సోమవారం 1 జనవరి 2018



ఆదివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 31 । కనిష్ఠం 18

కొత్త ఏడాది.. 2018
ఉప్పొంగే మది



ఖమ్మంలో యువత కేరింత

- అర్ధరాత్రి యువత సందడి..
- కేక్‌లు కట్ చేసి సంబురాలు
- జిల్లాలో రూ.మూడు కోట్ల వ్యాపారం

14

హేతుబద్ధీకరణకు
కసరత్తు!

- తక్కువ విద్యార్థులున్న పాఠశాలల విలీనం
- సన్నాహాలు చేస్తున్న విద్యాశాఖ
- పది లోగా నివేదిక అందిచాలని అధికారులకు ఆదేశం

12

ప్రగతి పథంలో...
వడివడిగా..



- మౌలిక సదుపాయాల కల్పనలో భేష్
- రూ.5,500కోట్లతో విద్యుత్ ప్రాజెక్టులు
- భవిష్యత్ కాంతి పుంజాలుగా కేటీపీఎస్, బీటీపీఎస్
- రూ.55.88కోట్లతో 72 చిన్నతరహా పరిశ్రమలు..
- ప్రజాప్రతినిధులు దృష్టి సారిస్తే మరింత పురోగతి

2018కి స్వాగతం..

పేజీల ప్రపంచానికి దిక్సూచిలాంటి కాలం... మరో గతాన్ని సృష్టించింది. మన మనోగతాన్ని మళ్లీ కొత్తదనంలోకి తీసుకుపోయింది. ఉమ్మడి ఖమ్మం నుంచి అభివృద్ధి జాడలు వెతుక్కొంటున్న భద్రాద్రి కొత్తగూడేనికి కొత్త ఏడాది ఎదురేగి వచ్చింది. గోదారమ్మ ప్రవాహం... ఆదుకునే భద్రాద్రి రామయ్య... సింగరేణి 'కోల్'పతరువు.. విద్యుత్ వెలుగులు పంచే కేటీపీఎస్.. అన్నదాతకు ఆర్థిక వెన్నుదన్నుగా పామాయిల్ ఫ్యాక్టరీ.. చెప్పుకొంటూ పోతే ప్రగతి ముద్రలు కోకొల్లలు.వాగ్దానాల వర్తమానమిక నేటి గతం!

అడుగుజాడలు ఎప్పుడూ మిగిలే ఉంటాయి. కానీ 2017 ఓ అరుదైన ఘట్టం! తదుపరి ఏడాదినీ శాసించగల కీలక ఘట్టాలు దీని సొంతం.

భవిష్యత్ కాంతిపుంజాలుగా కేటీపీఎస్ ఏడో దశ.. బీటీపీఎస్.. పాల్వంచలో సమీకృత ఉక్కుకర్మాగారం.. ఇంటింటికీ నీరందించే భగీరథ.. ఈ పథకాలు అమల్లోకి వచ్చేది 2018లోనే! మరి ఏమవుతుంది? కాలం ఏం ఖరారు చేస్తుంది? వేచి చూద్దాం!!

-ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

సెంటర్‌స్ప్రెడ్‌లో



ఖమ్మం జిల్లా వైరాలో మిషన్ భగీరథ ట్రయల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

ఉగాది నాటికి..
ప్రతీ ఇంటికి తాగునీరు

- ఉమ్మడి జిల్లాలో 32లక్షల మందికి నీటి సరఫరా
- ఆర్‌అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వైరాలో మిషన్ భగీరథ ట్రయల్‌రన్ విజయవంతం

సెంటర్‌స్ప్రెడ్‌లో

పైసలిస్తలేరు!

14

- నగదు చెల్లింపుల్లో బ్యాంకర్ల కొర్రీలు
- నిల్వలు లేవని చేతులెత్తేస్తున్న తీరు
- ఇబ్బందులుపడుతున్న అన్నదాతలు
- రబీ సాగుపై తీవ్ర ప్రభావం



బాలవెలుగు పాఠశాలలో న్యూ ఇయర్ వేడుకలు

మణుగూరురూరల్, డిసెంబరు31: సమితిసింగారం పంచాయతీ పరిధిలోని సంతోష్‌నగర్ బాలవెలుగు పాఠశాలలో ఆదివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు దోసపాటి పిచ్చేశ్వరరావు న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేసి పాఠశాల విద్యార్థులకు కేక్, మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మల్లీఖార్జున్, సనాల్‌కుమార్, వట్టం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దోసపాటికి 'గౌతమ్ మోడల్' సన్మానం



దోసపాటిని సన్మానిస్తున్న దృశ్యం

మణుగూరురూరల్, డిసెంబరు 31: పట్టణంలోని గౌతమ్ మోడల్ పాఠశాలలో భద్రాచలం, కొత్తగూడెం, మణుగూరు గౌతమ్ విద్యాసంస్థల సిబ్బంది ఆదివారం క్రేడాయ్ అవార్డు గ్రహీత దోసపాటి వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంనుంచి అంచెలంచెలుగా వ్యాపార రంగంలో ఎదిగి ప్రభుత్వం నుంచి అవార్డునందుకోవడం అభినందనీయమన్నారు. సన్మాన కార్యక్రమంలో వాసవి కిట్టి మహిళల అధ్యక్షురాలు దోసపాటి లక్ష్మీ, గౌతమ్ విద్యాసంస్థల వివిధ బ్రాంచ్‌ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'నూతన' శుభాకాంక్షలు

- సుఖః సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష



మణుగూరురూరల్, డిసెంబరు31: పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన సంవత్సరం మొదటి నెలలోనే ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తోన్న మణుగూరు మునిసిపాలిటీ ప్రజలకు ఇంటింటి నల్లానీళ్ళు రాబోతున్నాయని, అదేవిధంగా పేదలకు డబుల్ ఇళ్లను సంక్రాంతికి ప్రారంభించనున్నామన్నారు. ప్రధాన రహదారిపైన నిర్మించిన కోడిపుంజులవాగును ప్రారంభిస్తే.. వాహనదారుల సమస్యలకు ఇబ్బందులు తొలగనున్నాయన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన కోట్ల నిధులతో సమితిసింగారం రోడ్డు, చినరావిగూడెం బ్రిడ్జి పనులనుల ను ప్రారంభిస్తామన్నారు. బీటీపీఎస్‌కు నిర్మించే రైల్వేలైన్‌తో మణుగూరు రూపమేమారి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.

7 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తారా ప్రసాద్
- కరపత్రాల ఆవిష్కరణ

భద్రాచలం, డిసెంబరు 31: భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తారా ప్రసాద్ తెలిపారు. ఆదివారం స్థానిక భగవాన్‌దాస్ కాలనీలో జరిగిన బీజేవైఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. పాల్‌రాజ్ ఇంజనీరింగు కాలేజీ గ్రౌండ్‌లో ఈ నెల ఏడున పోటీలను ప్రారంభించనున్నట్టు తెలిపారు. పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రంరాజు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, కుంజా సత్యవతి, జిల్లా ఉపాధ్యక్షుడు కుంజా ధర్మారావు, నాయకులు సీతారామరాజు, పసుమర్తి సతీష్, బాలకృష్ణ, సంతోష్, రవితేజ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర హాలో
- సీతారామ ఎంసీప

పినపాక మండల అధికారుల సమాచారం

తహసీల్దార్	9652528386
ఎంపీడీవో	9440906951
ఎంఈవో	9959087110
సీఐ బయ్యారం	9440795328
ఎస్ఐ, కరకగూడెం	9440904284
ఎస్ఐ బయ్యారం	9440904283
రేంజి అధికారి	9440816277
విద్యుత్ ఏడీఈ	9440811536
వెలుగు ఏపీఎం	9704789715
సీడీపీవో	7095556826
పీఆర్ ఏఈ	9959156956
ఇరిగేషన్ ఏఈ	9652177622
ఐటీడీఏ ఏఈ	8142574999
వ్యవసాయాధికారి	72888942

మొక్కల పెంపకం వల్ల సమృద్ధిగా వర్షాలు: ఎమ్మెల్యే

అశ్వాపురం డిసెంబరు 31: మొక్కలు పెంచడం వల్ల అవి వృక్షాలుగా మారి అడవులు పెరిగి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని సీతరాంపురంలో సీతారామ ప్రాజెక్ట్ పనులు చేపడుతున్న మేఘా ఇంజనీరింగ్ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. సీతరాంపురం, గొందిగూడెం రహదారి వెంబడి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం సీతరాంపురంలోని మానవీయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నాయకులు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేఘా ఇంజనీరింగ్ సంస్థ వారు గ్రామంలో మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. మొక్కలు నాటి వదిలేయకుండా వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తోకల లత, మేఘా ఇంజనీరింగ్ సంస్థ జీఎం శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కందుల కృష్ణార్జున్‌రావు, మందడి కరుణాకర్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, రమేష్, ఖదీర్, నయీం తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే పాయం

మధ్యాహ్న వర్కర్లను తొలగించే యోచన మానుకోవాలి: సీఐటీయూ

మణుగూరు, డిసెంబరు31: మధ్యాహ్న భోజన వర్కర్లను తొలగించాలని చేస్తున్న ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ నేత బండి రాజేష్ డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్షయ పాత్రకు మొత్తం పెత్తనమిచ్చి మిడ్డే వర్కర్‌లను తొలగించేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. 20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకాన్ని కనీస వేతనం లేకుండానే ఇన్నాళ్లు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఊడిగం చేసిన వారికి న్యాయం చేయకుండా తొలగించాలనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. సమావేశంలో వర్కర్‌లు మడకం అరుణ, సోలం పద్మ, నైనారపు చంద్రకళ, జహీర బేగం, లక్ష్మీ, బద్రమ్మ, నర్సమ్మ, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులందరికీ పరిహారం చెల్లించాలి: రేగా

అశ్వాపురం డిసెంబర్ 31: సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితులందరికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు డిమాండ్ చేశాడు. మండల పరిధిలోని మొండికుంటలో సీతారామ ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోయి పరిహారం రాని నిర్వాసిత రైతులను ఆదివారం ఆయన కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతుల వివరాలు సేకరించి ఫోన్ ద్వారా కలెక్టర్‌తో మాట్లాడి నిర్వాసితుల వివరాలను తెలిపారు. నిర్వాసితులందరికీ పరిహారం అందే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోశం నర్సింహారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమరేందర్, నాయకులు ఎన్నా అశోక్, బేతం రామకృష్ణ, కొండబత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్నం రేగా

బయోమెట్రిక్ ద్వారా లైఫ్ సర్టిపికెట్ల జారీ

భద్రాచలం, డిసెంబరు 31: భద్రాచలంలోని ఆల్ పెన్షర్ల కార్యాలయంలో బయోమెట్రిక్ పద్ధతి ద్వారా పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్లను జారీ చేసే ప్రక్రియను ఆదివారం ఆల్ పెన్షనర్లు అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు ప్రారంభించారు. సర్టిఫికెట్ల కోసం వృద్ధులు ప్రతీ సంవత్సరం తీవ్ర కష్టాలు పడుతుంటారని, ఈ ప్రక్రియ ద్వారా వారికి ఆ కష్టాలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు వై.మంగయ్య, నాయకులు డి.కృష్ణమూర్తి,ప్రసాద్ పాల్గొన్నారు.

అమ్మో.. ఇరుకు వంతెనలు

- భయాందోళనలో ప్రజలు
- పట్టించుకోని అధికారులు


సంజీవరెడ్డిపాలెం గ్రామ శివారులో


సంజీవరెడ్డిపాలెం గ్రామం వద్ద


నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామం వద్ద

బూర్గంపాడు, డిసెంబరు 31: మండల పరిధిలోని పలు ఇరుకు వంతెనలు భీతికొల్పుతున్నాయి. మోరంపల్లి బంజర నుంచి బూర్గంపాడు, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం మీదుగా భద్రాచలం ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇరుకు వంతెనలు ప్రమాదకరంగా ఉండటం, ఆ ప్రాంతంలో ఎటువంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతోందనన్న భయం పీడిస్తోంది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల మోరంపల్లిబంజర గ్రామ శివారులోని ఇరుకు వంతెన వద్ద ఓ వాహనం ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని తప్పించబోయి.. ప్రమాదవశాత్తూ వాగులో బోల్తా పడింది. ఆ సమయంలో ఆ వాహనంలో డ్రైవరుతో పాటు తన కుమారుడు మాత్రమే ఉండటం వారికి ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ప్రయాణీకులు ఉండినట్లయితే పెద్ద మొత్తంలో ప్రాణనష్టం జరిగేదన్న వాదనలు వినపించాయి.

ఇరుకు వంతెనలు.. ఆ పై మూల మలుపులు

అసలే ఇరుకు వంతెనలు.. అక్కడ ప్రమాదకర మూల మలుపులు ఉండటంతో.. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. పాల్వంచ నుంచి పుణ్యక్షేత్రమైన భద్రాచలం వచ్చే భక్తులు, పక్క రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, ఒడిశాలకు ప్రయాణించే పలు వాహనాలు ఎక్కువగా మోరంపల్లిబంజర, బూర్గంపాడు, సారపాక మీదుగా వస్తుంటాయి. కాని మండలంలోని ఇరుకు వంతెనలు, మూల మలుపులతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కాని సంబంధిత అధికారులు రక్షణ చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా.. అవసరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరైనా మంత్రులు వచ్చే సమయంలోనో.. భద్రాద్రి ఉత్సవాల సమయంలో మాత్రమే హడావుడిగా రోడ్లపై ఏర్పడిన గోతులను తూతూ మంత్రంగా పూడ్చటం అధికారులకు ఆనవాయితీగా వస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంతో రద్దీ ఉండే ఈ ప్రాంతంలో అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవడంలో అధికారులు వైఫల్యం ప్రజల ప్రాణాల మీదకు వస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ మిడిల్ క్లాస్ అబ్బాయి
- విజయభాస్కర్ హలో
- గోపాలకృష్ణ టైగర్ జిందాబాయి
- శివం (సారపాక) రోమియో జూలియట్

చర్ల అధికారుల సమాచారం

తహసీల్దార్	9701346984
ఎంపీడీవో	9440906954
ఎస్ఐ	9440795325
ఏవో	7288894264
అటవీశాఖాధికారి	9440810348
పశువైద్యాధికారి	8790997837
సీడీపీవో	9951629372
చర్ల పీహెచ్‌సీ	9441732943
సత్యనారాయణపురం	
పీహెచ్‌సీ	8885643395
వెలుగు ఏపీఎం	9704789732
ఏపీవో	7095502044
తాలిపేరు ఈఈ	9908734734
తాలిపేరు డ్యాం	
ఇన్‌చార్జ్ డీఈ	7075238444
జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్	9490773211
ఎంఈవో	9866706893

వారాంతపు సంతలో పోలీసుల తనిఖీలు


తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

చర్ల, డిసెంబరు31: చర్ల మండల కేంద్రంలో ఆదివారం జరిగిన వారపు సంతలో చర్ల పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను ప్రశ్నించారు. వారి అవసరమైన కాగితాలను పరిశీలించారు. వివరాలు సరిపోవడంతో ప్రశ్నించి.. వదిలేశారు. పాతచర్ల, బస్టాండ్ సెంటర్, ఆయిల్ బంక్, సంత మార్కెట్‌ల్లో ఈ తనిఖీలు జరిగాయి. అలాగే భద్రాచలం, చర్ల ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలను తనిఖీలు చేశారు. అనుమతి పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. పత్రాలు తప్పనిసరిగా ఉండాలని ఎస్ఐ వారికి సూచించారు. ఈ తనిఖీల్లో చర్ల ఎస్ఐ సత్యనారాయణ, సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

5న నేత్ర శస్త్ర చికిత్సశిబిరం

భద్రాచలం, డిసెంబరు 31: ఈ నెల 5న పట్టణంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నామని కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు పేర్కొన్నారు. ఆదివారం ప్రచార వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్, అవోపా, లయన్స్ క్లబ్, మారుతి నర్సింగ్ కాలేజీ, ఎన్ఎస్ఎస్ యూనిట్, వికాస తరంగిణి సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం మమతా జనరల్ వైద్యశాల సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం మండలాల్లోని గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరిగి సర్వే నిర్వహించి కంటి చూపు తక్కువగా ఉన్న వారి పేర్లు నమోదు చేస్తారని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. బి.సుబ్బరాజు, లయన్ సత్యనారాయణ, జి.రాజారెడ్డి, డా. ఇ.భాను ప్రసాద్, బ్రహ్మారెడ్డి, రామారావు, శ్రీనివాసు, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వీధి నాటకోత్సవాలను జయప్రదం చేయండి'

భద్రాచలం, డిసెంబరు 31: ఈ నెల 2, 3 తేదీల్లో జరిగే వీధి నాటకోత్సవాలను, ధూం..ధాం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భద్రాచలం పట్టణ సాహితీవేత్తలు కోరారు. సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పదో మహాసభలు ఈ నెల 2, 3, 4 తేదీల్లో భద్రాచలం పట్టణంలో జరుగుతున్న సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2,3 తేదీల్లో సాయంత్రం 5 గంటల నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో వీధి నాటకోత్సవాలు, దూందాం కార్యక్రమాలు నిర్వహించబడతాయని ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు ఇ.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజున మహాకవి రచించిన ప్రతిజ్ఞ, దేవేంద్ర శాంతారావు రచించిన భారతమ్మ ఎక్కడ, రెండో రోజున ప్రజానాట్యమండలి రచించిన వీర తెలంగాణ, రైతు సమస్యలపై రైతు వీధి నాటకాలు ప్రదర్శించబడతాయని తెలిపారు. అంతేగాక అభ్యుదయ, సామాజిక పాటలకు నృత్యాలు ప్రదర్శించనున్నారని తెలిపారు.

అభివృద్ధికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే



భద్రాచలం, డిసెంబరు 31: భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సున్నం రాజయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో నీటిపారుదల రంగానికి అగ్ర ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించాలని కోరారు. నియోజకవర్గంలో నడుస్తున్న రూ.35కోట్ల విలువైన ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు విద్య, వైద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వం తరపున అనేక మంచి పథకాలను తీసుకొస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అసెంబ్లీ ప్రస్తావించడంతో పాటు సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు అసెంబ్లీ వద్ద ఆందోళనలు చేసేందుకు కూడా తాము సిద్ధంగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరుతూ.. అందరికీ ఎమ్మెల్యే రాజయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చెట్టు నుంచి జారిపడి గొర్రెల కాపరి మృతి

కల్లూరు,డిసెంబరు31: గొర్రెల కాపరి చెట్టుపై నుంచి జారిపడి మృతి చెందాడు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన బోగినబోయిన శ్రీనివాసరావు(40) ఈనెల 25న గొర్రెలను మేపేందుకు వెళ్లాడు. ఈక్రమంలో చెట్టుపైకిఎక్కి కొమ్మలు నరుకుతుండగా జారి పడ్డాడు. తీవ్ర గాయాల కారణంగా,పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

డెంగ్యూతో మహిళ మృతి

- మృతురాలి భర్త, కుమారుడికీ వ్యాధి లక్షణాలు


అబేదాబేగం(ఫైల్)

దుమ్ముగూడెం డిసెంబరు 31: దుమ్ముగూడెం మండలంలోని సీతానగరానికి చెందిన ఎండీ.అబేదాబేగం(31) డెంగ్యూ లక్షణాలతో ఆదివారం మృతిచెందారు. ఇటీవల జ్వరంతో బాధపడుతుండగా వారం క్రితం భద్రాచలంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ఈనెల 30న విజయవాడ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. కాగా మృతురాలి భర్త షంషుద్దీన్, కొడుకు షహెన్‌షాసైతం జ్వరంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది.

మిన్నంటిన రోదనలు

- విషాదసంద్రంలో ప్రవళిక, శ్రీనివాస్ కుటుంబం
- అశ్వారావుపేట ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం
- ఇరుకుటుంబాల ఘర్షణ

అశ్వారావుపేట, డిసెంబరు31: ఊటుకూరి మీనా ప్రవళిక, వనమా శ్రీనివాస్ మృతదేహాలకు ఆదివారం అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శవపంచనామా నిర్వహించారు. శనివారం దమ్మపేట మండలం నెమలిపేటలో ప్రవళికను హత్య చేసి, శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోవటం తెలిసిందే. ఇరుకుటుంబాల బంధువులు, స్నేహితులు పెద్దఎత్తున ప్రభుత్వ ఆసుపత్రికి చేరారు. వారి రోదనలతో ఆస్పత్రి ప్రాంగణం మిన్నంటింది. ఈ మరణాలకు మీరంటే మీరే కారణమంటూ వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్తతలు నెలకొంది. దమ్మపేట ఎస్‌ఐ ప్రవీణ్ ఇరువర్గాలను దూరంగా పంపటంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. పంచనామా అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు

శ్రీనివాసరావు కుటుంబం చిన్నాభిన్నం

వనమా శ్రీనివాసరావు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొనేందుకు అతడి బంధువులు ఆసుపత్రికి వచ్చారు. శ్రీనివాసరావు తల్లి చనిపోయింది.తండ్రి మరోవివాహం చేసుకున్నాడు. దీంతో శ్రీనివాసరావు, అతడి సోదరి అమ్మమ్మ తాతయ్యల వద్ద పెరిగాడు. ప్రస్తుతం హైదరాబాదులో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. శ్రీనివాస్ ప్రవళికను హత్యచేసి, తాను ఆత్మహత్యకు పాల్పడటంతో ఆ కుటుంభం చిన్నాభిన్నమైంది. సోదరి మాత్రమే మిగిలింది. తల్లి చనిపోవడం, తండ్రి దూరంగా ఉండటంతో, శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడటంతో వృద్ధులైన అమ్మమ్మ నానమ్మల రోదన అంతా ఇంతా కాదు.



ప్రవళిక మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, రోదిస్తున్న శ్రీనివాస్ సోదరి, కుటుంబ సభ్యులు

పెళ్లికి నిరాకరించడంతోనే..

మృతులిద్దరూ దగ్గర బంధువులు. శ్రీనివాస్, ప్రవళికను వివాహమాడాలని భావించాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులను కోరుతూ వచ్చాడు. ఈ నేపథ్యంలో ప్రవళికకు అశ్వారావుపేటకు చెందిన వ్యక్తితో వివాహం నిశ్చయించారు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ తనను వివాహం చేసుకోవాలని ఒత్తిడి తెచ్చాడు. లేకుంటే ఇద్దరం కలసి ఆత్మహత్యచేసుకుందామంటూ శనివారం ప్రవళికపై ఒత్తిడి చేసినట్టు సమాచారం. దీనికి ప్రవళిక నిర్ద్వంద్వంగా తోసిపుచ్చడంతో ఆమెను హత్యచేసి, తానూ ఆత్మహత్య చేసుకున్నాడు.

ఎమ్మెల్యే పరామర్శ

అశ్వారావుపేట ఎమ్మెల్యే ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఆదివారం ఉదయం అశ్వారావుపేట వచ్చారు. ప్రవళిక కుటుంబ సభ్యులను పరామర్శించ్చారు. ప్రభుత్వ ఆసుత్రిలో మృతదేహాలను సందర్శించి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రాత్రంతా భయం భయంగా విద్యార్థులు

నెమలిపేటలో కలవరం

దమ్మపేట, డిసెంబర్ 31: రోజూ పాఠాలు చెప్పే ఉపాధ్యాయురాలు కళ్లెదుటే హత్యకు గురికావటంతో విద్యార్థులంతా భయభ్రాంతులయ్యారు. శనివారం రాత్రంతా నిద్రలేకుండా గడిపారని తల్లిదండ్రులు తెలిపారు. రోజూ తమకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయరాలు రక్తపుమడుగులో కొట్టుకుంటూ ప్రాణాలు విడిచే సంఘటన చూసిన వారు కలత చెందారు. ప్రవళికను హత్య చేసి, ఆత్మహత్య చేసుకున్న శ్రీనివాసరావు సంఘటనతో నెమలిపేట ఉలిక్కిపడింది. మృతురాలి తండ్రి ఊటుకూరు శ్రీనివాస రావు ఫిర్యాదుతో ఎస్‌ఐ ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేశారు.

కుట్రపూరితంగా బస్సు దహనం

- వైరా ఘటనలో ఇద్దరి అరెస్టు
- మరో ఐదుగురిపై కేసు
- ఏసీపీ ప్రసన్నకుమార్

వైరా, డిసెంబరు 31: వైరా ఆర్టీసీ బస్టాండులో బస్సు దహనం కుట్రపూరితమేనని ఏసీపీ డి.ప్రసన్న కుమార్ తెలిపారు. ఈకేసులో ప్రధాన నిందితుడు మాచర్ల క్రాంతి, నాలుగో నిందితుడు అన్నెపోగు నరేష్‌ను ఆదివారం సాయంత్రం అరెస్టు చేశారు. మధిర కోర్టుకు రిమాండ్ చేశారు. వైరా సీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ఈ వివరాలు వెల్లడించారు. ఈబస్సు దహనానికి సంబంధించి ఏడుగురిపై కేసు నమోదు చేశారు. డిసెంబర్ 17న మందకృష్ణ మాదిగను అరెస్టు చేయటం, బెయిల్ రాకపోవడంతో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయాలనే ఒక పథక ప్రకారం కుట్రపన్నారు. గతనెల 21న సాయంత్రం ఖమ్మంలో కుట్రచేశారు. మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు, రఘునాథపాలెం మండలంలోని మంచుకొండకు చెందిన మాచర్ల క్రాంతి, ఈకేసులో రెండో నిందితుడు శరత్(ఆదిలాబాద్), మూడో నిందితుడు వినయ్‌చంద్ అలియాస్ నాని(కరీంనగర్) సమావేశమై ఒక పథకాన్ని రూపొందించారు. నల్గొండకు చెందిన లింగస్వామి, ఖమ్మానికి చెందిన తూరుగంటి అంజయ్యలతో చర్చించి వారి సలహాలు, సహకారం తీసుకున్నారు. ఖమ్మంలోని ఓ పెట్రోలు బంకులో రెండు బాటిళ్లలో నాలుగు లీటర్ల పెట్రోలు కొనుగోలు చేశారు. నాలుగో నిందితుడైన అన్నెపోగు సురేష్ డ్రైవర్‌గా కారులో 21వతేదీ రాత్రి వైరా చేరుకున్నారు. అర్ధరాత్రి 1.20గంటల సమయంలో క్రాంతి, శరత్ బస్సులోపల పెట్రోలు చల్లి నిప్పంటించారు. వినయ్‌చంద్ జెండాలు, ప్లేకార్డులు ఏర్పాటుచేశారు. దాంతో మధిర డిపోనకు చెందిన బస్సు దహనమైంది. రూ.ఐదులక్షల నష్టం జరిగింది. ఈ సమావేశంలో వైరా సీఐ నాయుడు మల్లయ్య స్వామి, వైరా, చింతకాని, తల్లాడ ఎస్‌ఐలు టి.నరేష్, మొగిలి, మేడ ప్రసాద్ పాల్గొన్నారు.


పోలీసుల అదుపులో నిందితుడు

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ఖమ్మంరూరల్,డిసెంబర్ 31: ఈతకు వెళ్లి ఖమ్మం మున్నేరులోగల్లంతైన దోమకొండ గోపి(19)మృతదేహం ఆదివారం లభ్యమైంది. చింతకాని మండలం రామకృష్ణాపురానికి చెందిన వెంకటేశ్వర్లు, లక్ష్మి కుమారుడైన గోపి శనివారం మిత్రులతో కలిసి గోళ్లపాడు వద్ద ఉన్న మున్నేరులో సరదాగా ఈతకు వెళ్లాడు. ఈక్రమంలో లోతట్టు ప్రాంతలోకి వెళ్లిన ఆయన మునిగిపోయాడు. పోలీసులు గజఈతగాళ్లతో శనివారం అర్ధరాత్రి వరకూ వెతికారు. మృతదేహం దొరకలేదు. ఆదివారం ఉదయం మృతదేహాన్ని కనుగొన్నారు. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.


గోపి మృతదేహం

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం

మధిరలో ఒకరు, దుమ్ముగూడెంలో మరొకరు

మధిర రూరల్, డిసెంబరు 31: మధిర రైల్వే ఓవర్‌బ్రిడ్జిపై ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరు తీవ్రగాయాలయ్యాయి. బైక్‌ను ఆటో ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. కృష్ణాజిల్లా నందిగామకు చెందిన ఫెరోజు శ్రీను (31) కార్పెంటర్‌గా జీవనం సాగిస్తున్నాడు. మధిరలో పనిచేసి మధ్యాహ్నం మూడుగంటల సమయంలో ద్విచక్ర వాహనంపై నందిగామవైపు వెళుతున్నాడు. మధిర రైల్వే ఆర్‌ఓబీ బ్రిడ్జిపై వెళ్తుండగా వెనుకవైపు నుంచి వచ్చాన ఆటో అతడి బైక్‌ను ఢీకొట్టింది. బైక్ నడుపుతున్న శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనుక కూర్చోన్న కొత్తగూడేనికి చెందిన బోణాల భాస్కర్‌రావుకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ట్రాక్టర్ ఢీకొట్టగా మరొకరు..

దుమ్ముగూడెం: మండల పరిధిలోని బుర్రవేముల వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. మరో యువకుడు గాయపడ్డాడు. వైట్ నాగారానికి చెందిన ముర్రం రమేష్ (21), పర్సిక శ్రీను మోటారు సైకిల్‌పై వెళుతుండగా.. ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో సురేష్ అక్కడికక్కడే మృతి చెందగా, శ్రీను గాయాలపాలయ్యాడు. సంఘటనా స్థలాన్ని ఏఎస్‌ఐ కృష్ణప్రసాద్ సందర్శించి, కేసు నమోదు చేశారు.


ఘటన ప్రదేశంలో శ్రీను మృతదేహం

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 1, 2, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.




వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమిలావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	08

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855

ఈవో రమణమూర్తి: 94910 00705

ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	05
వందగదుల సదనం	62	13
శ్రీరామ సదనం	18	04
టీటీడీ సదనం	26	12
సౌమిత్రి సదనం	30	06

సంప్రదించండి..

దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకరికి : రూ.20

ఘనంగా 'కృష్ణవేణి' క్రీడోత్సవాలు

ఖమ్మంస్పోర్ట్స్, డిసెంబరు 31: ఖమ్మంనగరంలోని కృష్ణవేణి కళాశాల వార్షిక క్రీడోత్సవాలు ఆదివారం సర్దార్‌పటేల్ స్టేడియంలో ఘనంగ నిర్వహించారు. పోటీలలో సుమారు రెండవేల మంది క్రీడాకారులు పాల్గొని ఉత్సాహంగా పోటీలుపడ్డారు. కేరింతలతో అల్లరిచేశా రు. విద్యార్థులకు కబడ్డీ, క్రికెట్, ఖోఖో, రన్నింగ్, స్కిప్పింగ్, తదితర క్రీడాంశాలు నిర్వహించారు. అంతకుముందు పోటీలను ప్రారంభించడానికి టుటౌన్ సీఐ రాజిరెడ్డి ప్రభుత్వ అధ్యాపకుల అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అంతేముఖ్యమని క్రీడలవల్ల జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెరిగి, మానసిక ఒత్తిడి తగ్గిస్తాయని తెలిపారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కృష్ణవేణి కళాశాల డైరెక్టర్లు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఎం. కోటేశ్వరరావు, జగదీష్, ప్రిన్సిపాల్ రాంచందర్‌రావు అధ్యాపకులు, పీఈటీలు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ



ఆట ప్రారంభిస్తున్న కళాశాల డైరెక్టర్ వైవీ



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు



బాలికల కబడ్డీ

వేస్ట్‌ల్యాండ్స్‌లో రాపత్తు సేవ

భద్రాచలం, డిసెంబరు 31: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాపత్తు సేవల్లోభాగంగా మూడో రోజైన ఆదివారం ఆలయ సమీపంలోని వేస్ట్‌ల్యాండ్స్ ప్రాంతంలో రాపత్తు సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం నుంచి స్వామి వారిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం అంబాసత్రంలో అందంగా అలంకరించిన మండపంలో ఆసీనులను చేశారు. ఈసమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

జిల్లా రైతుకు 'రైతు రత్న' పురస్కారం

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 31: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రకటిం చే ఉత్తమ రైతు పురస్కారం అవార్డు ఖమ్మం జిల్లా రైతుకు వచ్చింది. ఆదివారం హైదరాబాదులో ఉత్తమ రైతు పురస్కారాన్ని, వ్యవసాయడైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వేంసూరు మండలం కందుకూరుకి చెందిన గొర్ల సత్యనారాయణరెడ్డికి ఉత్తమరైతు పుర స్కారం ప్రకటించారు. సత్యనారాయణరెడ్డి సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేసినందుకు ఈ అవార్డు వరించిది. అనంతరం మంత్రులు హరీష్‌రావు, పోచారం శ్రీనివాసరెడ్డి, ఈటల రాజేందర్‌ల చేతులమీదుగా సత్యనారాయణ రెడ్డికి పురస్కారం అందజేశారు. అనంతరం వ్యవసాయ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మన్ కృపాకరరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం కొంగర వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి అరుణజ్యోతి, నా యకు లు ఇంటూరి భాస్కర్, సీతా రాంరెడ్డి, అరుణకుమారి, ఏడీఏలు, ఏఓలు పాల్గొన్నారు.



మంత్రి హరీష్‌రావునుంచి ఉత్తమరైతు పురస్కారం స్వీకరిస్తున్న దృశ్యం

'ఆంధ్రజ్యోతి' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంటౌన్, డిసెంబరు 31: 'ఆంధ్రజ్యోతి' తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం (2018) క్యాలెండర్‌ను రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మంలో తన నివాసంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతు అనేక విషయాల సమాచారంతో ముద్రించిన ఆంధ్రజ్యోతి క్యాలెండర్ అంటు ప్రజల్లో ఎంతో ఆదరణ ఉందని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ తాళ్లూరి పుల్లారావు, బ్యూరో ఇన్‌చార్జ్ నలజాల వెంకటరావు, యాడ్ మేనేజర్ మానాప్రగడ రమేష్ పాల్గొన్నారు.



ప్రగతి పథంలో..
వడివడిగా..

- సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్న భద్రాద్రి జిల్లా
- ఆవిర్భావం తర్వాత పెరిగిన వేగం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి వైపు వడివడిగా అడుగులు వేస్తోంది. కొత్త జిల్లాగా ఏర్పాటైన తర్వాత ఈ వేగం మరింతగా పెరిగింది. విస్తీర్ణంలో రాష్ట్రంలోనే అతి పెద్ద జిల్లా అయిన భద్రాద్రి.. పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, రహదారులు, విద్య, వైద్యం, తదితర మౌలిక సదుపాయాల కల్పనలో పురోగతి సాధిస్తోంది. దీనికి పునాదిగా మారిన 2017లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలు చూద్దాం...

- ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

మెరుగైన రహదారులు..

జిల్లాలో ఏడు రెండు వరుసల రహదారుల అభివృద్ధికి రూ.111కోట్లు మంజూరు కాగా, వీటిలో మూడు రహదారుల పనులు పూర్తికాగా, నాలుగు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో 12 వంతెనల నిర్మాణ పనులకుగాను రూ.148కోట్లు కేటాయించారు. ఇందులో ఏడు పనులు పురోగతిలో ఉండగా, నాలుగు పనులు టెండర్ల ప్రక్రియ దశలో ఉన్నాయి. మరొక పనికి అంచనా వేయాల్సి ఉంది. ఏజెన్సీలోని తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో ఎనిమిది రహదారుల నిర్మాణాలకు రూ.420.38కోట్లు మంజూరు చేశారు. ప్రస్తుతం వీటిలో ఒక పని పురోగతిలో ఉండగా, మిగిలిన పనులు అంచనాలు తయారు చేసే దశలో ఉన్నాయి. ఇక, తిరువూరు నుంచి సారపాక వరకు జాతీయ రహదారి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. సుమారు రూ.700కోట్లు వ్యయంతో ఈ పనులు జరుగుతున్నాయి. ఇదేగాకుండా హైదరాబాద్ నుంచి తొర్రూరు, మహబూబాబాద్ మీదుగా కొత్తగూడెం వరకు జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఇల్లెందు, కాచనపల్లి, గుండాల మీదుగా వరంగల్ జిల్లాకు జాతీయ రహదారిని ప్రతిపాదన చేశారు. మణుగూరు, దామరతోగు, రంగాపురం నుంచి గుండాలకు జాతీయ రహదారిని ప్రతిపాదన చేశారు.

జిల్లాలో విద్యాభివృద్ధి..

జిల్లాలోని 1,038 ప్రాథమిక పాఠశాలలకు 2,181మరుగుదొడ్ల నిర్మాణాలు జరిగాయి. 175 ప్రాథమికోన్నత పాఠశాలలకు 439మరుగుదొడ్లు ఉన్నాయి. 160 జిల్లా పరిషత్ పాఠశాలలకు 1,622మరుగుదొడ్లు నిర్మించారు. జిల్లాలో 106 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల బోధన జరుగుతుంది. కొత్తగా ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి, కరకగూడెం, భద్రాచలం, బూర్గంపాడులలో కస్తూర్బా పాఠశాలలు ఏర్పాటుచేసి ఇంగ్లీషులో పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. కేజీ టు పీజీ విద్యలో భాగంగా పాత కొత్తగూడెంలో ఇంగ్లీషు మీడియం పాఠశాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో 283 ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలో విద్యార్థులకు విద్యాబోధన జరుగుతోంది.

ఉపాధి హామీ పథకం..

ఈ ఏడాదిలో 50లక్షల పని దినాలు లక్ష్యంగా కల్పించి రూ.59.23కోట్లు ఖర్చుచేసి 34లక్షల పని దినాలు పూర్తిచేశారు. తెలంగాణ హరితహారంలో భాగంగా 22.52లక్షల మొక్కలు నాటించారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ద్వారా 205 గ్రామ పంచాయతీల్లో 43,741 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఉపాధి పనుల కింద లింకప్ చేశారు.

విద్యుత్ హబ్‌గా భద్రాద్రి జిల్లా..

ప్రభుత్వం నూతనంగా రూ.5,500కోట్లతో 800మెగావాట్ల సామర్థ్యంగల కేటీపీఎస్ ఏడవ దశ, రూ.7,200కోట్లతో 1080మెగావాట్ల విద్యుత్ సామర్థ్యంగల బీటీపీఎస్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపట్టింది. ఇప్పటికే జిల్లాలో 1720మెగావాట్ల సామర్థ్యంగల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. ఇవి పూర్తయితే.. సుమారు 3,600మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనుంది. 7వ దశ పూర్తయితే ప్రస్తుతం కేటీపీఎస్ ఓ అండ్ ఎం కర్మాగారంలో ఉత్పత్తి జరుగుతున్న 720 మెగావాట్ల సామర్థ్యంగల కర్మాగారాన్ని నిలిపివేయనున్నారు. దాని స్థానంలో మరో 800మెగావాట్ల సామర్థ్యంగల ప్రాజెక్ట్‌ను నిర్మించే యోచనలో టీఎస్ జెన్కో యాజమాన్యం ఉంది. దీనికితోడు 12 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ విద్యుత్ ప్లాంట్‌లో పాల్వంచలోని నవభారత్ వద్ద నిర్మించేందుకు టీఎస్ జెన్కో చర్యలు చేపట్టింది.

జిల్లాలో రూ.55.88కోట్లతో 72 పరిశ్రమలు..

జిల్లా విభజన అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.55.88కోట్లతో 72 చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇవి పూర్తయితే.. సుమారు 1100మందికి ఉపాధి అవకాశం లభించనుంది. వీటిలో వివిధ దశల్లో 180 అనుమతులు లభించాయి. ఇంకా 30 అనుమతుల కోసం సిద్ధంగా ఉన్నాయి.

జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు :

జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మొదటి, రెండవ దశలలో కలిపి 5,963 ఇళ్లు మంజూరయ్యాయి. కొత్తగూడెం నియోజకవర్గం మినహా మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో ఈ గృహ నిర్మాణాలను ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ చేపట్టింది. నాలుగు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు సుమారు వెయ్యి ఇళ్ల నిర్మాణాలు చేపట్టి గృహాలను కూడా సంబంధిత ప్రజా ప్రతినిధులు, మంత్రులచే ప్రారంభోత్సవాలు కూడా జరిగాయి. అయితే కొత్తగూడెం నియోజకవర్గంలో మాత్రం నిర్మాణ దశలోనే ఉన్నాయి.



సీతారామ ఎత్తిపోతల పథకం

ప్రభుత్వం భారీ వ్యయంతో సీతారామ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టింది. దుమ్ముగూడెం వద్ద చేపట్టిన ఈ ప్రాజెక్ట్.. రూ.7,926కోట్ల వ్యయంతో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని 9.36లక్షల ఎకరాలకు సాగునీరందజేయనున్నారు. అయితే.. ఈ ఎత్తిపోతల పథక నిర్మాణానికి భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. అశ్వాపురంలోని మొండికట్ట, టేకులపల్లి, ములకలపల్లి ప్రాంతాల్లో ట్యాంకుల నిర్మాణాల పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. 2018 ఏడాది చివరి నాటికి జిల్లాలో సాగునీరందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది.

ప్రాజెక్టుల ఆధునికీకరణ..

చర్ల, దుమ్ముగూడెం మండలాలకు సాగునీరందించే లక్ష్యంతో తాలిపేరు ఆధునీకరణ పనులు చేపట్టారు. ప్రాజెక్ట్ కింద 24,700 ఎకరాలు సాగునీరందుతుంది. ఎడమ కాల్వ 40 కిలోమీటర్ల మేరకు, కుడి కాల్వ 15 కిలోమీటర్ల వరకు లైనింగ్ పూర్తిచేసి స్ట్రక్చర్ పనులు పురోగతిలో ఉన్నాయి. అశ్వారావుపేట మండలం గుమ్మడిపల్లి గ్రామంలోగల పెదవాగు ప్రాజెక్ట్ రూ.40 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టారు. పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్టు పనుల్లో దాదాపు రూ.3కోట్ల పనులు సాగుతున్నాయి. ఇవి పూర్తయితే మరో వెయ్యి ఎకరాలకు సాగునీరందుతుంది. దీంతో వచ్చే ఖరీఫ్ నాటికీ ఈ ప్రాజెక్ట్ నుంచి 10 వేల ఎకరాల సాగునీరు తథ్యం. ములకలపల్లి మండలంలోని మూకమామిడి పనులకు రూ.9కోట్లను కేటాయించారు. చంద్రుగొండ మండలంలోగల వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్‌కు మిషన్ కాకతీయ రెండవ దశ పనుల్లో భాగంగా రూ.4కోట్లు కేటాయించారు.



మిషన్ కాకతీయ ద్వారా సాగునీటికి పెద్ద పీట..

మిషన్ కాకతీయ పథకంలో ఇప్పటి వరకు 1, 2, 3 దశల్లో 159 చెరువుల అభివృద్ధి పనులకు రూ.308.58కోట్లు నిధులు ఖర్చుచేయడం జరిగింది. అలాగే మరమ్మతులు, పునరుద్ధరణ ఆధునీకరణ కింద 13,445ఎకరాలను స్థిరీకరించడానికి 31 చెరువులకు రూ.28.39కోట్లు మంజూరు చేయడం జరిగింది. నాల్గవ విడతలో రూ.53కోట్లతో 9 చెరువుల పునరుద్ధరణ పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ చెరువుల మరమ్మతులు పూర్తయితే జిల్లాలో 4,500 ఎకరాల స్థిరీకరణ జరుగుతుంది. వీటితోపాటు ఆర్ఆర్ఆర్ పథకంలో చింతల చెరువు, జోగారావు చెరువుల మరమ్మతులకు రూ.25కోట్లను కేటాయించారు.

గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్ల పరిస్థితి..

జిల్లాలో ఇప్పటి వరకు వివిధ పథకాలలో నిర్మించిన మరుగుదొడ్ల వివరాలు. నిర్మల్ అభియాన్ పథకం కింద 15,045, ఎస్ఆర్ఈజీఎస్ పథకం కింద 8,891, ఐఏవై, హడ్కో పథకం కింద 1,845, ఎస్‌బీఎం ద్వారా 12,123 మొత్తం మరుగుదొడ్లు 37,904నిర్మించారు. ఎస్‌బీఎం ద్వారా మంజూరైన మరుగుదొడ్లు 89,111కాగా, ప్రారంభ దశలో ఉన్నవి 36,323, పురోగతిలో ఉన్నవి 39,141, పూర్తయిన మరుగుదొడ్లు 13,648. ఇంకా మంజూరు కావలసినవి 5,194. తొలి విడత రూ.6వేలు చెల్లించనవి 7,530, చెల్లింపులు కానివి 25,351. మొత్తం జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు రూ.1,196.97లక్షలు మంజూరు కాగా, వీటిలో మరుగుదొడ్లు పూర్తిచేసిన వాటికి చెల్లించిన బిల్లులు రూ.476.87లక్షలు జిల్లాలో 23మండలాల్లో 205 గ్రామ పంచాయతీల్లో మొత్తం గృహాలు 2,11,122గృహాలున్నాయి. వీటిలో మరుగుదొడ్లు లేనివి 94,305, మరుగుదొడ్లు కలిగిన ఇళ్ల సంఖ్య 1,16,817 ఉన్నాయి.



నియోజకవర్గమే
నా దేవాలయం

- 'ఆంధ్రజ్యోతి'తో ఎమ్మెల్యే జలగం వెంకటరావు

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: కొత్తగూడెం నియోజకవర్గాన్ని నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గమే తన దేవాలయమని ఎమ్మెల్యే జలగం వెంకటరావు అన్నారు. ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరంలో మరింత మేలు జరగాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేపట్టేందుకు ఇప్పటికే కిన్నెరసాని రిజర్వాయర్ సమీపంలో పర్యాటకుల కోసం విశ్రాంతి గదులను నిర్మిస్తున్నామన్నారు. ఇల్లెందు క్రాస్ రోడ్డులోని 250 ఎకరాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో సెంట్రల్‌పార్కును ప్రారంభించడం జరిగిందన్నారు. పాల్వంచ, కొత్తగూడెం మునిసిపాలిటీ పరిధిలో ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేశామన్నారు. త్వరలో విమానాశ్రయం, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, మైనింగ్‌యూనివర్శిటీతోపాటుగా దేవాలయాల అభివృద్ధికి కూడ కృషి చేస్తాన్నారు. కేటీపీఎస్ 7వదశ నిర్మాణం పూర్తైన తర్వాత 800మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అక్కడ కూడ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. 8వ దశ యూనిట్ కూడ ఏర్పాటుకు త్వరలో శ్రీకారం చుట్టేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. 24గంటలపాటు నియోజకవర్గంలో రైతులకు ఉచితంగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నూతన సంవత్సరంలో ప్రారంభమవుతుందన్నారు.



కొత్త ఏడాదిలో
అభివృద్ధి పరుగు

- ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్, రోడ్ల పనులు వేగవంతం
- 'ఆంధ్రజ్యోతి'తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం) కొత్త సంవత్సరంలో ఉమ్మడి జిల్లా అభివృద్ధి సంక్షేమంలో మరింత వేగవంతంగా ముందుకుసాగనుందని రోడ్లుభవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భగా మంత్రి 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. జిల్లాలో సాగునీరు, తాగునీరుతోపాటు విద్యుత్ ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తిచేయడం జరుగుతుందని, జాతీయ, రాష్ట్రీయ రహదారులను కూడా నిర్ణీతగడువులోగా పూర్తిచేస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతుల అవస్థలు, ఆత్మహత్యలు చూసిన కేసీఆర్.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 9గంటలు విద్యుత్ ఇచ్చారని, ఇప్పుడు 24గంటల విద్యుత్ అమలుచేయడానికి సిద్ధమయ్యారని అన్నారు. రైతులు ఆటోమేటిక్‌స్టార్టర్ల తొలిగించి సెల్‌ఫోన్‌తో ఆపరేట్‌చేసే నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్టార్టర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది ఉమ్మడి ఖమ్మంజిల్లాలో రూ.7వేల కోట్లతో 1080 మెగావాట్లవిద్యుత్ ఉత్పత్తికి నిర్మిస్తున్న భద్రాద్రి వపర్‌ప్లాంట్, రూ.5290కోట్లతో 800మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి పాల్వంచలోని కేటీపీఎస్ 7వ దశలో పనులు సాగుతున్నాయన్నారు. ఇవి పూర్తయితే రాష్ట్రంలో విద్యుత్ వెలుగులు నింపనున్నాయని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో పాలేరు, వైరాకు ట్రయల్‌రన్ పూర్తయిందని, త్వరలో గోదావరి ప్రాజెక్టుకు ట్రయల్‌రన్ పూర్తవుతుందని, ఉగాదినాటికే ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు చేసి తాగునీరు అందించబోతున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లాలో 6.74లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు రూ.7926 కోట్లతో నిర్మిస్తున్న సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు కూడా వేగవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. 2018లో సీతారామ ప్రాజెక్టుకు ఒక స్వరూపం రానుందని అన్నారు. అలాగే ఉమ్మడిజిల్లాలో చేపట్టనున్న ఖమ్మం-సూర్యాపేట, ఖమ్మం-అశ్వారావుపేట, కొదాడ- కురవి, కొత్తగూడెం-ఇల్లెందు మీదుగా హైదరబాద్‌కు నిర్మించే జాతీయ రహదారులు పనులు ప్రారంభంకానున్నాయని తెలిపారు. భద్రాచలాన్ని పుణ్యక్షేత్రంగా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో ప్రభుత్వం తరపున చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షలతో ముందుకు తీసుకెళ్లి అభివృద్ధిలో భద్రాద్రి, కొత్తగూడెంజిల్లాలు నెంబర్‌వన్ గా ఉండేలా చర్యలు తీసుకుంటానని తుమ్మల అన్నారు.

హ్యాపీ న్యూ ఇయర్

- జిల్లా ప్రజలకు మంత్రి తుమ్మల, ప్రముఖుల శుభాకాంక్షలు

ఖమ్మం కలెక్టరేట్: జిల్లా ప్రజలకు రాష్ట్ర రోడ్లుభవనాలశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కొత్త సంవత్సరం ఆనందపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. గతేడాది జిల్లా అభివృద్ధికి సహకరించిన అధికారులకు, అన్ని వర్గాల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు చెబుతూనే కొత్తసంవత్సరంలోనూ అదే ఒరవడిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని పథకాలను విజయవంతంగా నిర్వహించి ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా పనిచేయాలని ఆయన కోరారు. మంత్రితోపాటు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు నామానాగేశ్వరరావు, టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య, జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్,జేసీ టి.వినయ్‌కృష్ణారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు.

ఉగాది నాటికి.. ప్రతీ ఇంటికి తాగునీరు

- ఉమ్మడి జిల్లాలో 32లక్షల మందికి నీటి సరఫరా
- వైరాలో మిషన్ భగీరథ ట్రయల్ రన్ ప్రారంభోత్సవంలో తుమ్మల

వైరా, డిసెంబరు 31: మొదట ప్రకటించిన సమయం కంటే ఒక ఏడాది ముందుగా ఉగాది నాటికే ఇరు జిల్లాల్లోని ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ తాగునీరు సరఫరా చేస్తామని ఆర్అండ్‌బీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మంజిల్లా వైరా రిజర్వాయర్ వద్ద ఆదివారం మిషన్ భగీరథ ట్రయల్‌రన్‌ను మంత్రి ప్రారంభించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే తొలిగా ఖమ్మం జిల్లాలోని పాలేరు, వైరా మిషన్ భగీరథ ట్రయల్‌రన్‌లను విజయవంతంగా నిర్వహించామన్నారు. త్వరలో గోదావరి నుంచి మిషన్ భగీరథ ట్రయల్‌రన్ నిర్వహిస్తామని ప్రకటించారు. మొదట 2019 ఉగాది నాటికి ఇంటింటికి తాగునీరిస్తామని ప్రకటించామని, అయితే.. ఇప్పుడు ఒక ఏడాది ముందుగానే 2018 ఉగాది నాటికి ఇంటింటికీ తాగునీరిస్తామని స్పష్టం చేశారు. ఈ ఘనత భీష్మ ప్రతిజ్ఞ చేసిన సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 32లక్షల మందికి తాగునీరు సరఫరా చేస్తామని చెప్పారు. పాలేరు భగీరథ నుంచి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఏడు మండలాలకు చెందిన 376గ్రామాలకు, ఒక పట్టణానికి తాగునీరిస్తామన్నారు. దీన్ని రూ.578కోట్లతో నిర్మించామన్నారు. వైరా నుంచి 11మండలాల్లోని 462గ్రామాలకు, ఒక మునిసిపాలిటీకి నీరిస్తామన్నారు. రూ.730కోట్లతో దీన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. గోదావరి భగీరథ నుంచి 22మండలాల్లోని 1826గ్రామాలకు, ఐదు మునిసిపాలిటీలకు నీరు సరఫరా చేస్తామన్నారు. రూ.2,250కోట్లతో నిర్మిస్తున్నామని వివరించారు. అంతకముందు వైరాలోని శాంతినగర్ వద్ద మంత్రి తుమ్మలకు ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ ద్విచక్రవాహనాల ర్యాలీతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి ద్విచక్రవాహనంపై మూడుకిలోమీటర్లు ర్యాలీగా మంత్రి తుమ్మల రిజర్వాయర్ వద్ద మిషన్ భగీరథ ప్రాంతానికి చేరుకున్నారు. వైరాలో షాదీఖానా నిర్మించాలని ముస్లింలు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్‌పర్సన్ కవిత, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు, జడ్పీటీసీ ఉమాదేవి, వైరా సర్పంచ్ వాలీ, భగీరథ ఎస్ఈ సుభాష్‌నందన్‌రెడ్డి, డీఈఈ నవీన్‌కుమార్, ఏఈఈలు సత్యసాయి, మూర్తి, మహేందర్, ఐబీ ఈఈ నరసింహారావు, డీఈఈ పి.శ్రీనివాస్, వైరా ఏఎంసీ చైర్మన్ నర్సింహారావు, ఆత్మ చైర్మన్ వెంకటేశ్వరరావు, వైరా తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో మల్లీశ్వరి, జడ్పీ అధికారిణి డి.శిరీష, వైస్ఎంపీపీ తన్నీరు జ్యోతి, రైతుసమన్వయ సమితి జిల్లా సభ్యులు మచ్చా నర్సింహారావు, గుత్తా వెంకటేశ్వరరావు, వైరా, కొణిజర్ల కన్వీనర్లు కన్నాల నాగకోటేశ్వరరావు, దొడ్డపనేని రామారావు, టీఆర్ఎస్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, ఇరుపార్శపు భాస్కర్‌రావు, తన్నీరు నాగేశ్వరరావు, శ్రీరామనేని విజయ్‌భాస్కర్, మొరంపూడి ప్రసాదరావు, వల్లభి శ్రీను, దగ్గుపాటి సత్యనారాయణ, పగడవరపు వీరభద్రం, పూర్ణచంద్రరావు, సర్పంచ్‌లు చింతనిప్పు కరుణాకర్‌రావు, కోరే వెంకటేశ్వర్లు, ఇలారపు వాసు పాల్గొన్నారు.



ద్విచక్రవాహన ర్యాలీలో బైకు నడుపుతున్న మంత్రి తుమ్మల

Define population and community

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

Jr. Inter Botany

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.



Y.Somaprasad Reddy
Senior Faculty

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes.
Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

సారికకు సాయం చేయరూ

మెదడులో గడ్డ కట్టిన రక్తం

ప్రాణాపాయ స్థితిలో పాప

సాయంకోసం తల్లిదండ్రుల ఎదురుచూపు

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్31: తల్లిదండ్రులకు ఒక్కగానొక్క సంతానం. ఎంతో మురిపెంగా చూసుకుంటున్నారు. ఈక్రమంలో ఆడుతూ పాడుతూ బడికి వెళ్తున్న ఆ చిన్నారి మెదడులో రక్తం గడ్డ కట్టింది. ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. అసలే కూలీనాలీ చేసుకుని జీవించే ఆ దంపతులు తమ కూతురికి ఇలా కావడంతో ఆందోళన చెందుతున్నారు. తమ కూతురిని రక్షించుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని అబ్బుగూడుం గ్రామానికి చెందిన బురుగు కృష్ణ, నాగమణి దంపతులు. వీరికి నాలుగేళ్ల కుతురు సారిక ఏకైక సంతానం. ఇటీవల పాఠశాలలో ఆడుకుంటూ కిందపడిపోవడంతో స్థానిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కొత్తగూడెం తరలించి పరీక్షలు చేయించగా.. మెదడులో రక్తం గడ్డకట్టినట్లు వైద్యులు నిర్ధరించారు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు హైదరాబాద్ తీసుకెళ్లి వైద్యం చెయించారు. ఇందుకు రూ. 50 వేలు వెచ్చించారు. పాపకు ఆపరేషన్ నిర్వహించాలని ఇందుకు రూ. ఐదు లక్షలు ఖర్చువుతుందని వైద్యులు చెప్పడంతో హతాశులయ్యారు. అంత నగదు లేకపోవడంతో పాప ప్రాణాన్ని దక్కించుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ఈనేపథ్యంలో కొంతమంది కళాకారులు సారికకు సాయం చేసేందుకు ముందుకొచ్చారు.గత శుక్రవారం రాత్రి చంద్రుగొండలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాకారులు హీరో రాంచరణ్ డూప్, జబర్దస్త్ సాగర్, రాణి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రూ 71,600 వేలు విరాళాలుగా వచ్చాయి.



బాధిత చిన్నారితో తల్లిదండ్రులు

జాతీయ అథ్లెటిక్స్‌కు గౌతమీనగర్ మహిళ



జావెలింగ్ త్రో ఆడుతున్న చంద్రకళ

అశ్వాపురం డిసెంబర్ 31: మండల పరిధిలోని గౌతమీ నగర్ కాలనీ కి చెందిన మొర్వినేని చంద్రకళ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యింది. ఫిబ్రవరి 21నుంచి 25 వరకు బెంగుళూరులోజరిగే పోటీల్లో ఆమె పాల్గొననుంది. వెటరన్ అథ్లెటిక్స్ పోటీల్లో మంచిర్యాలలో జరిగిన పోటీల్లో డిస్కస్‌తో, షార్ట్‌పుట్, హ్యామర్‌త్రో, జావెలిన్‌త్రోలో ఆమె బంగారు పతకాలు సాధించారు.అదేవిధంగా 400మీటర్ల పరుగుపందెంలో వెండి పతకం సాధించింది.ఆమెను పలువురు అభినందించారు.

[redacted] వార్తలు



సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ

ఇల్లెందుటౌన్,డిసెంబరు31: సింగరేణి యాజమాన్యం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆదివారం స్థానిక జీఎం కార్యాలయంలో జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం వివిధ రకాల వివరాలతో నూతన సంవత్సర క్యాలెండర్లను రూపొందించడం అభినందనీయమాన్నరు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లేల సుబ్బారావు, ఏజెంట్ బొళ్ళం వెంకటేశ్వర్లు, పర్సనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

టేకులపల్లి: నూతన సంవత్సర సింగరేణి క్యాలెండర్, డైరీలను సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం లక్ష్మీనారాయణ ఆదివారం టేకులపల్లిలోని సింగరేణి ఆఫీసర్స్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేవోసీ పీవో వేణుగోపాల్, పర్సనల్ మేనేజర్ సీహెచ్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ జీఎం(ఐఈడీ) గిరిధర్‌రావు, వెల్ఫేర్ ఆఫీసర్ విశ్రాంత్, ఎస్టేట్ అధికారి తావుర్యా నాయక్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ జీఎం

ఇల్లెందుటౌన్,డిసెంబరు31: సింగరేణి యాజమాన్యం కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం డయల్ యువర్ జీఎం నిర్వహించనున్నట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ చందా లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం సాయంత్రం 4:30 గంటల నుంచి ఐదు గంటల వరకు కార్మికులు వారి కుటుంబ సభ్యులు తమ సమస్యలను ఫోన్ నెం. 241414కు డయల్ చేసి జీఎం దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

ఉత్సాహంగా వనమహోత్సవం

పాల్వంచ టౌన్, డిసెంబరు 31: పాల్వంచ పద్మశాలి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఆదివారం వనమహోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. పట్టణ సమీపంలోని కల్వ భాస్కర్ మామిడి తోటలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు ఆటాపాటలతో సందడి చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్‌కట్ చేసి ముందస్తుగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘ అధ్యక్షుడు గుగ్గిళ్ల రామ్మూర్తి, రమాకాంత్, దోమల కిషోర్, లక్ష్మీకాంతం, జనార్ధన్, సతీష్, కనకరాజు, శ్యాం, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

హేతుబద్ధీకరణకు విద్యాశాఖ కసరత్తు?

- జిల్లాలో 10 మంది విద్యార్థుల కంటే తక్కువగా ఉన్న పాఠశాలలు 72
- 20 మంది కంటే తక్కువ పిల్లలున్న పాఠశాలలు 74
- 10లోగా నివేదిక కోరిన విద్యాశాఖ
- సమీప పాఠశాలల్లో విలీనంపై చర్చ

కొత్తగూడెం అర్బన్, డిసెంబరు 30: రేషనైలేజేషన్‌కోసం విద్యాశాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. 10మంది విద్యార్థులకంటే తక్కువగా ఉన్న పాఠశాలలు, 20మంది కంటే తక్కువగా ఉన్న యూపీఎస్ పాఠశాలలు, 30మంది కంటే తక్కువగా ఉన్న ఉన్నత పాఠశాలల వివరాలతో కూడిన నివేదికను 10వ తేదీలోగా ఆయా జిల్లా విద్యాశాఖ అధికారులు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పంపించాలని ఆదేశాలందడం దీన్ని బలపరుస్తోంది. విద్యార్థుల వివరాలతోపాటు సమీప పాఠశాలల వివరాలు, రోడ్డు, రవాణా సౌకర్యాలు తదితర వివరాలు కూడ అందజేయాలని ఆదేశించారు. డీఎస్సీకి ముందే రేషనలైజేషన్ చేయడంవల్ల మిగులు ఉపాధ్యాయులను విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలలకు పంపించటానికి అవకాశం ఉంది. కాగా జిల్లాలో 1,239 ప్రాథమిక పాఠశాలలు, 288 యూపీఎస్ పాఠశాలలు, 290 ఉన్నత పాఠశాలలున్నాయి. పదిమంది విద్యార్థులకంటే తక్కువగా ఉన్న ప్రాథమిక పాఠశాలలు 72, 20మంది కంటే తక్కువగా ఉన్న పాఠశాలలు 74ఉన్నాయి.

మండలాల వారీగా పాఠశాలలు...

17మండలాల్లో 10మంది కంటే విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలు ఈ విధంగా ఉన్నాయి. అశ్వాపురం మండలంలో నాలుగు పాఠశాలలు, చర్లలో నాలుగు, దుమ్ముగూడెంలో మూడు, గుండాలలో ఏడు, జూలూరుపాడులో ఐదు, టేకులపల్లిలో ఆరు, కొత్తగూడెంలో తొమ్మిది, ములకలపల్లిలో పది, మణుగూరులో నాలుగు, పినపాకలో 14, పాల్వంచలో మూడు, దమ్మపేటలో రెండు, చంద్రుగొండలో రెండు పాఠశాలలు ఉన్నాయి.

చర్చనీయంశమైన విలీనం...

గతంలో సమీప పాఠశాలల వివరాలు తెరమీదకు రావడంతో ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రులు వ్యతిరేకించారు. అయితే పది మందిలోపు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండటంవల్ల లక్షలాది రూపాయలు వృథా అవుతున్నాయని, ఉపాధ్యాయులు ఒకే చోట ఏళ్ల తరబడి పాతుకుపోయి, తమ సొంత పనులు చేసుకుంటున్నారనే విమర్శలున్నాయి. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగాను ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగాను అదేవిధంగా ఉపాధ్యాయులు పదవీ విరమణ పాఠశాలల్లో కూడా ఖాళీ పోస్టులు భర్తీ కాకుండా ఉన్నాయి. వీటిని భర్తీచేయటానికి రేషనలైజేషన్ ఒకటే మార్గమని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు తక్కువగాఉన్న పాఠశాలలు కూడా సమీప పాఠశాలల్లో విలీనం చేయడంతోపాటు విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కలుగచేయడంవల్ల తల్లిదండ్రుల నుంచి విమర్శలు తలేత్తే ఆవకాశం ఉండదు. విద్యా సంవత్సరం చివర్లోనైనా రేషనలైజేషన్, బదిలీలు చేయాలని ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



తరగతి గదిలో బోధన దృశ్యం

ఇల్లెందు ఏరియాకు కేవోసీ మణిహారం: జీఎం

టేకులపల్లి, డిసెంబర్ 31: ఇల్లెందు ఏరియాలో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి కేవోసీ మణిహారమని ఇల్లెందు జీఎం లక్ష్మీనారాయణ అన్నారు. టేకులపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది కేవోసీలో ఆలస్యంగా ఉత్పత్తి ప్రారంభించినా.. లక్ష్యానికి చేరువలో ఉన్నామన్నారు. ఈ ఆర్థిక సంవసత్సరం తొమ్మిది నెలల కాలంలో ఇల్లెందు ఏరియాలో 4.15లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యంకాగా 4.71లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి(113శాతం) సాధించామన్నారు. కేవోసీలో 2.26లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంకాగా రెండు లక్షల టన్నుల ఉత్పత్తి సాధించామన్నారు. 3.32లక్షల టన్నుల బొగ్గును రైల్వే ద్వారా, 1.77లక్షల టన్నుల బొగ్గును రోడ్డు మార్గం ద్వారా రవాణా చేశామన్నారు. కోయగూడెం పరిసర గ్రామాల ప్రజలకు మెడికల్ క్యాంపుల ద్వారా 5,350మందికి వైద్య సేవలందించామన్నారు. 667 బదిలీఫిల్లర్ పోస్టులకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. దేశ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రక్షణలో తగు జాగ్రత్తలు తీసుకొంటూ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ సమావేశంలో కేవోసీ పీవో వేణుగోపాల్, పర్సనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ జీఎం(ఐఈడీ) గిరిధర్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇల్లెందు ఏరియా జీఎం లక్ష్మీనారాయణ

తిరుపతిరావు కమిటీ సిఫారసులను రద్దు చేయాలి

జూలూరుపాడు, డిసెంబరు 31: ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి సంఘాలు పోరాడుతున్నా ప్రభుత్వం నేటికి చట్టం చేయకపోవడం శోచనీయమని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ చాంద్‌పాషా అన్నారు. జూలూరుపాడులో ఆదివారం జరిగిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రతిఏటా పది శాతం వరకు ఫీజులు పెంచుకోవచ్చని తిరుపతిరావు కమిటీ సిఫారసు చేయడం దారుణమన్నారు. తక్షణమే తిరుపతిరావు కమిటీ సిఫార్స్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసీం, నాయకులు రవి, సుమన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి వైద్యశాల ఎత్తివేత..?

- నేటి రాత్రి నుంచి షిఫ్టుల రద్దు..
- ఇల్లెందు వైద్యశాలలో క్యాంటీన్ మూత
- ఎత్తివేత అవాస్తవం: డీసీఎంవో నేరెళ్ల

ఇల్లెందుటౌన్,డిసెంబరు31: సింగరేణి ఇల్లెందు ఏరియా వైద్యశాలను ఎత్తివేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ వైద్యశాల దాదాపు బ్రిటీష్ కాలం నుంచీ కొనసాగుతోంది. దీనికి అనుసంధానంగా జేకే కాలనీ, కోయగూడెం మిలీనియమ్ కాలనీలో మినీ వైద్యశాలలు కొనసాగుతున్నాయి. ఇల్లెందు ఏరియాలో కార్మికుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోవడం, గనుల జీవితకాలం సమీపిస్తుండడంతో ఇల్లెందు ప్రధాన వైద్యశాల సహా ప్రస్తుతం కొనసాగుతున్న మరో రెండు వైద్యశాలలను ఎత్తివేసేందుకు యాజమాన్యం చర్యలు తీసుకున్నట్లు తెలుసింది. సోమవారం నుంచి ఏరియా వైద్యశాలలో రాత్రి షిఫ్టులు రద్దు చేయడం ఇందుకు బలాన్నిస్తోంది. ఇన్‌పేషెంట్లకు భోజనం, అల్పాహారం అందించేందుకు వైద్యశాలలో ఏర్పాటు చేసిన వంటశాలలు సైతం సోమవారం మూడపడ్డాయి. ఇప్పటికే వైద్యుల సంఖ్యను క్రమంగా తగ్గించారు. ఇటీవలే డిప్యూటీ సీఎంవోను సైతం ఇతర ఏరియాకు బదిలీ చేయగా.. ఏరియా అధికారుల ఒత్తిడి మేరకు తాత్కాలికంగా నిలిపివేశారు. మూడు నెలల తరువాత వైద్యశాలను పూర్తిగా మూసివేసి కొత్తగూడెం ప్రధాన వైద్యశాలకు అనుసంధానంగా కొనసాగించనున్నట్లు సింగరేణి అధికారులు అనధికారికంగా పేర్కొంటున్నారు. ఏరియా వైద్యశాలలో ఐదుగురు వైద్యులు, డిప్యూటీ సీఎంవో, జేకే కాలనీలో ఒకరు, కోయగూడెం మిలీనియమ్ కాలనీలో ఒకరు చొప్పున పనిచేస్తున్నారు. వైద్యులకు ప్రస్తుతం కాల్ డ్యూటీని కేటాయించినట్లు తెలుస్తోంది. ఇల్లెందు ఏరియాలో వైద్యశాల లేకపోతే తమకు ప్రాథమిక వైద్యం కూడా అందుబాటులో లేకుండా పోతుందని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ విషయమ్మై వైద్యశాల డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నేరళ్లను సంప్రదించగా.. వైద్యశాల రద్దు వాస్తవం కాదన్నారు. యథావిధిగానే కొనసాగుతాయని పేర్కొన్నారు.



ఇల్లెందు ఏరియా వైద్యశాల..

చిలకలగండి ఆలయంలో భక్తుల సందడి



అశ్వారావుపేట డిసెంబర్31: మండల పరిధిలోని చిలకలగండి ముత్యాలమ్మ ఆలయం ఆదివారం భక్తులు పొటెత్తారు. ఆంగ్ల సంవత్సరం ఆఖరిరోజు, ఆదివారం కావడంతో పెద్దఎత్తున భక్తులు చిలకలగండికి తరలివచ్చారు. భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, పూజలు చేశారు.

రూ.కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

సీఎం కేసీఆర్, మంత్రి తుమ్మల, ఎంపీ సహకారం మరువలేనిది

త్వరలో సీఎం కేసీఆర్‌ని తీసుకొస్తా 8 ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

అశ్వారావుపేట డిసెంబర్31: సీఎం కేసీఆర్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఉభయజిల్లాలోనే కాక రాష్ట్రంలోనే అత్యధిక అభివృద్ధిపనులు చేపట్టినట్టు ట్రైకార్ చైర్మన్, ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. గత మూడున్నర సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో సీసీ రహదారులు, ప్రధాన రహదారులు, వంతెనలు, చెరువులు, కాలువలు, దమ్మపేటలో కొత్త పామాయిల్ ఫ్యాక్టరీ, అశ్వారావుపేట ఫ్యాక్టరీ విస్తరణ, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అంకంపాలెంలో గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల, ఆశ్రమ పాఠశాలలను గురుకులాలకు మార్చడం, ఏకలవ్య, మైనార్టీ, బీసీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు చేసిన పనులేకాక భవిష్యత్‌లో దమ్మపేట, చంద్రుగొండ మండలాల్లో డిగ్రీ కళాశాలలు, అశ్వారావుపేట డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధిచేయడంతో పాటు మిగిలిన పనుల మంజూరుకోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. త్వరలోనే పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రిని తీసుకొచ్చి మిగిలిన పెండింగ్ పనులను మంజూరు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్టు ఆయన తెలిపారు.



మార్కెట్‌లో న్యూఇయర్ కళ





అశ్వారావుపేటలో రంగులు, మిఠాయిలు దుకాణాల వద్ద రద్దీ

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్31: నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం అశ్వారావుపేట వీధులు వివిధ రకాల దుకాణాలు, జనాలతో సందడిసందడిగా కనిపించింది. బేకరీ దుకాణాలలో పలుకరాల కేక్‌లు, బ్రెడ్‌లుతో కనువిందుగా కనిపించాయి మిఠాయి దుకాణదారులు వైవిద్యమైన రకాల మిఠాయిలను తయారు చేయడంతో ప్రజలు మిఠాయిలు కొనేందుకు ఎగబడ్డారు. అదే విధంగా పండ్లు, పూల దుకాణాలు, ముగ్గులు వేసేందుకు వివిద రకాలైన ముగ్గులు, వస్త్ర దుకాణాలు, చెప్పులు, ఫ్యాన్సీ దుకాణాలు సందడిగా కనిపించాయి. దుకాణాలు విద్యుత్ దీపాలతో అలంకరించారు. వీదులన్ని జనంతో రద్దీగా కనిపించాయి. మద్యం దుకాణాలు ఉదయం నుంచే రద్దీగా కనిపించాయి. రకరకా తినుబండారాలు, పలావు సెంటర్లు ఎక్కడ పడితే అక్కడ వెలిశాయి. యువకులు రాత్రి పార్టీలకోసం రహస్య ప్రదేశాలకు తరలివెళ్ళిపోయారు.

ములకలపల్లి: నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని ములకలపల్లి సెంటరులో వ్యాపారులు రంగులు, కేక్‌లు సిద్ధంగా ఉంచారు. ఆదివారం మండలంలోని ప్రజలు నూతన సంవత్సర వేడుకల కోసం కేక్‌లు, రంగులు తదితర వస్తువులను కొనుగోలు చేశారు. దీంతో ములకలపల్లి, జగన్నాధపురం సెంటర్లలో సందడి వాతావరణం నెలకొంది. నూతన సంవత్సరం సందర్భంగా వస్త్రాలను కూడ కొనుగోలు చేశారు. ఇంటి ముంగిళ్లలో నూతన సంవత్సర శుభాకాంలు తెలిపేందుకు రంగురంగులతో మహిళామణులు తీర్చిదిద్దారు.

పామాయిల్ తోటల్లోని కరెంటు లైన్లను మార్పించండి

మంత్రి తుమ్మలకు పామాయిల్ రైతుల వినతి

దమ్మపేట, డిసెంబర్ 31: పామాయిల్ తోటల మధ్యలోంచి వెళ్లిన కరంటు లైన్లను షిఫ్టింగ్ చార్జీలు లేకుండా మార్పించాలని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పామాయిల్ రైతులు కోరారు. ఆదివారం గండుగులపల్లిలోని ఆయన నివాసంలో మంత్రిని పామాయిల్ రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలిసి సత్కరిం చి వినతిపత్రం అందచేసారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. అప్పారావుపేటలో ప్రపంచ అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో నూతన కర్మాగారం నిర్మించడంతో ఆయిల్ ఎక్ట్రాక్షన్ రేట్ (ఓఈఆర్) పెరిగిందన్నారు. దీని ఫలితంగా పామాయిల్ ఫార్ముల 17.96 నుంచి 18.54కి పెరిగిందన్నారు. నట్ రికవరీ 9 నుంచి 10 శాతానికి పెరగటంతో పామాయిల్ పండ్ల గెలల ధరపెరిగిందన్నారు. కర్నాటకలో టన్ను గెలలకు ఎస్యూరెన్స్ ధర రూ.9500/- చెల్లిస్తున్నారని, తెలంగాణాలో రూ.10వేలు చెల్లించాలని కోరారు. డ్రిప్‌కు జీఎస్టీ తొలగించాలని, అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీకి ఇంటర్నల్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో కాసాని వెంకటేశ్వరరావు, దొడ్డా ప్రసాద్, కొల్వి వెంకట రమణ ఉన్నారు



తుమ్మలను సత్కరిస్తున్న పామాయిల్ రైతులు

మండలానికి రూ.20లక్షలు మంజూరు

8 కాంగ్రెస్ నాయకుడు కారం శ్రీరాములు

దమ్మపేట, డిసెంబర్ 31: రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి నిధుల నుంచి దమ్మపేట మండలానికి రూ.20లక్షలు మంజూరు అయినట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు కారం శ్రీరాములు తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. జగ్గారం, పట్వారిగూడెం, ముష్టిబండ, నాగుపల్లి గ్రామ పంచాయతీలకు రూ.5లక్షల చొప్పున మొత్తం రూ.20లక్షలు మంజూరు చేసారన్నారు. అంకంపాలెం, నాచారం, మల్కారం, అకినేపల్లి, దమ్మపేట, మొద్దులగూడెం, లింగాలపల్లి పంచాయతీలకు పనుల మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. పనులకు త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సమావేశంలో వాసం శ్రీనివాసరావు, కాకా ప్రసాద్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ముగ్గుల పోటీలు

అశ్వారావుపేట రూరల్, డిసెంబరు 31: అశ్వారావుపేట పట్టణంలోని జంగారెడ్డిగూడెంరోడ్‌లో గల షిర్డీసాయిబాబా మందిరంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో మహిళలు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. వివిధ గ్రామాలకు చెందిన మహిళలు అందమైన ముగ్గులు వేసి రంగులు అద్దారు.

పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసశర్మ, సేవాసమితి బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

ఇల్లెందురూరల్, డిసెంబరు31: నిరుద్యోగుల సమస్యలపై విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న బస్సుయాత్రను జయప్రదం చేయాలని ఏఐఎస్ ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు హరీష్, సాయి, ప్రవీణ్‌లు కోరారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు లక్ష ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి విస్మరించిందని ఆరోపించారు. సోమవారం ఇల్లెందులో జరుగనున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. అభిమన్యూ, సాయి, షాహిద్ పాల్గొన్నారు.

వ్యాపారులు సామాజిక దృక్పథం కలిగి ఉండాలి

ట్రైకార్ చైర్మన్ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

అశ్వారావుపేట టౌన్ డిసెంబరు 31: వ్యాపారులు సామాజిక దృక్పథం కలిగి ఉండాలని ట్రైకార్ చైర్మన్ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సూచించారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూనే సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతపరాచాలని చెప్పారు. స్థానిక సత్య సాయి కళ్యాణ మండపంలో ఆదివారం చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన తాటి వ్యాపారులనుద్దేశించి మాట్లాడుతూ.. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా జీఎస్టీ చెలింపు తప్పనిసరి అని, వ్యాపారులు ఎదుర్కోనే సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధిగా సహాకారం అందిస్తానాని అన్నారు. వ్యాపారులు వ్యాపారాలకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యకలపై దృష్టి సారించాలని కోరారు. నూతన కార్యవర్గాన్ని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు వ్యాపారులంతా ట్రైకార్‌చైర్మన్ తాటి వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించి జ్ఞాపికను అంజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి పుల్లరావు జడ్పీటీసీ అంకత మల్లికార్జునరావు, అశ్వారావుపేట సర్పంచ్ పుల్లయ్య, ఆత్మకమిటి చైర్మన్ కేవి సత్యనారాయణ, బండారు శ్రీను, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సమయవంతుల మహెశ్వరరావు, పాలడుగుల సబ్బరావు, దారా కృష్ణ, కంచర్ల బాస్కర్, సంకా ప్రసాద్, తోకల హరిష్, ఉమమహెశ్వరరావు, కంచర్ల రామారావు, గుడివాడ కృష్ణ, ముత్త సుమాకర్, కోరుకోండ రాం మెహన్‌రావు, చారుగోండ్ల వెంకన్నబాబు, తడికమళ్ళ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు





కొత్తగూడెంలోని ఓ బేకరీ దుకాణంలో కొనుగోళ్లదారుల కిటకిట, రంగవల్లులు వేస్తున్న మహిళలు

కొత్త ఏడాది.. ఉప్పొంగే మది

- అర్ధరాత్రి యువత సందడి.. కేక్‌లు కట్ చేసి సంబురాలు
- మద్యం, మాంసం దుకాణాల ఎదుట బారులు..
- జిల్లాలో 'కొత్తసంవతరం' వ్యాపారం రూ. మూడు కోట్లు

2018

(ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం) నయాసాల్ ఫుల్ జోష్‌ను పంచింది. కొత్త సంవత్సరానికి జిల్లా ప్రజానీకం ఘనంగా స్వాగతం పలికింది. కొత్త సంవత్సర వేడుకలకు ఏకంగా రూ. 3 కోట్లు ఖర్చు పెట్టింది. ఆదివారం ఆర్ధరాత్రి కేక్‌లు కట్ చేస్తూ యువత సంబురాలు చేసుకుంది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటు భద్రాచలం, అశ్వారావుపేట, పాల్వంచ, మణుగూరులో వేడుకలు అంబరాన్నంటాయి. మిఠాయి దుకాణాలు, బేకరీలు, గిఫ్ట్ ఆర్టికల్స్, వస్త్ర దుకాణాల్లో సందడి నెలకొంది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ముంగిళ్లను రంగవల్లులతో తీర్చిదిద్దారు.

కొనుగోలుదారులతో కిటకిట

మద్యం, మాంసం విక్రయాలు జోరుగా సాగాయి. బేకరీలు, బిర్యానీ హోటళ్లు ఆదివారం ఉదయం నుంచి కొనుగోలుదారులతో కిక్కిరిశాయి. ఆదివారం అర్ధరాత్రి వరకు అమ్మకాలు సాగాయి. జిల్లాలో 55 వరకు చికెన్ దుకాణాలుండగా 23 టన్నుల కోడి మాంసం విక్రయాలు జరిగాయి. గతంతో పోలిస్తే ధర తగ్గడంతో ఈసారి విక్రయాలు పెరిగాయని విక్రేతలు చెప్పారు. మటన్ విషయానికొస్తే గతంలో కిలో ధర రూ. 500 ఉండగా ఈ ఏడాది అది రూ. 600 చేరుకుంది. ఫలితంగా మటన్ విక్రయాలు కాస్తంత నెమ్మదించాయి. రోజువారీగా జిల్లాలో ఐదు టన్నుల మటన్ విక్రయాలు సాగుతాయి. ఆదివారం నాలుగు టన్నుల లోపే విక్రయాలు సాగడం గమనార్హం. చికెన్ అమ్మకాల్లో 30 శాతం నాటు కోళ్లు కావడం గమనార్హం. ఇక జిల్లాలో 72 మద్యం దుకాణాలు, ఇరవై పైచిలుకు బార్లు ఉన్నాయి. వీటి ద్వారా రూ. రెండు కోట్ల వరకు మద్యం అమ్మకాలు సాగాయి. బీర్లు రికార్డుస్థాయిలో అమ్ముడుపోయినట్టు పేరు చెప్పేందుకు ఇష్టపడని ఓ బార్ యజమాని ఆంధ్రజ్యోతితో పేర్కొన్నాడు. ఇక రెస్టారెంట్లలో సగటున 200 బిర్యానీ ప్యాకెట్లు అమ్మారు. గరిష్ఠంగా ఒక్కో బిర్యానీ రూ. 180 నుంచి రూ.200 వరకు విక్రయించారు. మొత్తానికి జిల్లాలో నూతన వేడుకల వ్యాపారం రూ. 3 కోట్ల వరకు ఉంటుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక ఖమ్మం జిల్లాలో కూడా నూతన వేడుకలు అంబరాన్నంటాయి. యువతీయువకులు ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న స్టాఫ్ రిపోర్టర్ రామారావు

సుఖసంతోషాలతో వర్ధిల్లాలి
వనమా వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి



పాల్వంచ, డిసెంబరు 31: జిల్లాలోని ప్రజలందరు సుఖసంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో మరిన్నీ వెలుగులు పంచాలని కోరారు.

ప్రజలు ఐకమత్యంతో మెలగాలి
ఎడవల్లి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకుడు



ప్రజలు ఐకతమ్యంతో మెలగాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా వారు ఆదివారం జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం అందరికీ శుభాలు కలిగించాలని, జిల్లా అభివృద్ధి పథంలో సాగాలని ఆయన కోరారు..

టెండర్లు జరిగి ఏడు నెలలు

నక్సల్స్ ప్రాంతాల్లో రోడ్లకు అనుమతుల నిరాకరణ .. అటవీ శాఖ అనుమతులు ఇవ్వకపోవడంతోనే

పాల్వంచ రూరల్, డిసెంబరు 31: నక్సల్స్ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం రూ. 60కోట్ల రహదారుల నిర్మాణానికి కేటాయించింది. అయితే ఈ రహదారులు పూర్తిగా రిజర్వు ఫారెస్ట్ వన్యమృగ సంరక్షణ పరిధిలో ఉండటంతో అనుమతులు ఇవ్వలేదు. దీంతో ఈ పనులకు ఏడు నెలల క్రితం టెండర్లు జరిగిన పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఈ ఏడాది నక్సల్స్ ప్రభావి ప్రాంతాల అభివృద్ధికోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, పాల్వంచ మండలాలకు రూ. 60కోట్లు కేటాయించింది. పాల్వంచ మండలం రాజాపురం నుంచి రేగళ్ల కొత్తగూడెం క్రాస్‌రోడ్డు వరకు 24కిలోమీటర్ల పొడవున రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు ఈ ప్రధాన రహదారికి రూ. 60కోట్లు మంజూరు చేశారు. ఏడు నెలల క్రితం టెండర్లు జరిపారు. మూడు బీట్లుగా విభజించి ఆర్‌అండ్‌బీశాఖ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఆ పనులు నేటికి ప్రారంభానికి నోచుకోలేదు. ఈ ప్రధాన రహదారి ఏజెన్సీ గ్రామాలను కలుపుతూ ప్రజలకు రాకపోకలు సమస్య తీరుతుంది. ఎన్నో ఏళ్ల క్రితం ఈ రోడ్డు అధ్వానంగా ఉండటంతో ప్రజల రాకపోకలకు అసౌకర్యంగా మారింది. ఈ నిధులతో రోడ్లు పూర్తిగా నిర్మాణం అవుతాయని ఏజెన్సీ ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. అయితే అటవీశాఖ అనుమతులు ఇవ్వలేదు. రిజర్వు ఫారెస్ట్, వన్య మృగ సంరక్షణ పరిధిలో రోడ్ల నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతులు ఇవ్వాలని వైల్డ్‌లైఫ్ ఎఫ్‌డీవో నాగభూషణం తెలిపారు. ఫారెస్ట్‌శాఖ క్లియరెన్స్ లేకపోవడం వల్ల పనుల ప్రారంభించలేదని ఆర్‌అండ్‌బీ ఈఈ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.



రూ. 60కోట్లు కేటాయించిన రోడ్డు ఇదే..



ఈ చిత్రంలో కన్పిస్తున్న రైతు పేరు కోటేశ్వరరావు. తాను పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించాడు. పదిహేను రోజుల వ్యవధిలో నగదు తన ఖాతాలో జమయ్యింది. నగదు తీసుకుందామని బ్యాంకుకు వెళితే కరెన్సీ లేదని చెబుతున్నారు. ఒకవేళ ఇచ్చినా అరకొరగా చేతిలో పెడుతున్నారు. ఇక ఏటీఎంల్లో చూస్తే ఎనీటైం నో క్యాష్. దీనికి బ్యాంకర్లు చెప్పే సమాధానం నగదు కొరత. ఇదీ కోటేశ్వరరావు ఒక్కడిదే కాదు.. జిల్లా వ్యాప్తంగా రైతులందరీ పరిస్థితి..

పైసలిస్తలేరు!

- నగదు చెల్లింపుల్లో బ్యాంకర్ల కొర్రీలు .. నిల్వలు లేవని చేతులెత్తేస్తున్న తీరు
- ఇబ్బందులుపడుతున్న అన్నదాతలు .. రబీ సాగుపై తీవ్ర ప్రభావం



జూలూరుపాడు ఎస్‌బీఐ

జూలూరుపాడు, డిసెంబరు31: అసలే రబీ సీజన్. నాట్లు జోరుగా వేసే తరుణం. ఆరుతడి పంటలు సాగు చేసే సమయం. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిపనికీ పైసలు అవసరం. కానీ దురదృష్టవశాత్తు రైతులకు పెట్టుబడికి పైసలు అందని పరిస్థితి నెలకొంది. నోట్ల రద్దు నిర్ణయం జరిగి ఏడాది పూర్తయినా అన్నదాతలను కరెన్సీ కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. బ్యాంకులు, ఏటీఎంల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

బ్యాంకుల కొర్రీలు

జిల్లాలో ప్రాజెక్టులు, చెరువుల పరిధిలో వరి నాట్లు వేస్తున్నారు. పెట్టుబడికి నగదు అత్యావసరం. కూలీల నుంచి ఎరువుల వరకు ప్రతిదానికి డబ్బులు అవసరం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతుల నగదు అవసరాలు తీర్చాల్సిన బ్యాంకులు చేతులెత్తేస్తున్నాయి. నగదు లేదంటూ కొర్రిలు పెడుతున్నాయి. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. జిల్లాలో ఖరీఫ్‌లో లక్షాయాభై వేల ఎకరాల్లో వరి సాగయింది. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించారు. ఇందుకు సంబంధించి నగదు వారి బ్యాంకు ఖాతాలో జమయ్యింది. కానీ నేటికీ ఏ ఒక్క రైతు పూర్తిస్థాయిలో నగదు తీసుకోలేదు. బ్యాంకు అధికారులను సంప్రదిస్తే వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. గట్టిగా నిలదీస్తే రెండు వేలో మూడు వేలో చేతిలో పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

ఉదాహరణకు జూలూరుపాడులోని ఎస్‌బీఐ, ఏపీజీవీబీలో రైతుల ధాన్యం తాలుకూ నగదు ఉంది. వాటిని తీసుకునేందుకు బ్యాంకుల వద్దకు రాగా డబ్బులు చెల్లింపుల్లో బ్యాంకర్లు పెట్టిన నిబంధనలు చూసి నివ్వెరపోతున్నారు. రోజుకు ఖాతాలో నుంచి రూ.20 వేలు మాత్రమే తీసుకోవాలని, ఎక్కువ మొత్తంలో డబ్బులు డ్రా చేసుకునే పరిస్థితి లేదని బ్యాంకర్లు రైతులకు చెపుతున్నారు. దీంతో ఈ రబీ సీజన్‌లో మొక్కజొన్న, కూరగాయలు, బొప్పాయి తదితర సాగు చేపట్టి వాటి పెట్టుబడులు పెట్టడానికి డబ్బుల కోసం బ్యాంకుల వద్దకు వెళ్లిన రైతులకు నిరాశ ఎదురౌతోంది. ఖరీఫ్‌లో పండించిన పత్తిని వ్యాపారులకు విక్రయించినప్పటికి వారు డబ్బులను రైతులకు అందించకుండా ఆన్‌లైన్ ద్వారా ఖాతాలలో సొమ్మును జమ చేశారు. దీంతో సదరు రైతులు ప్రస్తుతం పెట్టుబడుల కోసం ఆ సొమ్మును వినియోగించాలని భావించి బ్యాంకుల వద్దకు వెళ్లగా పరిమితి పేరుతో ఒక్కొక్కరికి రూ.20 వేలు మాత్రమే చెల్లిస్తామని చెపుతుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

చేతులెత్తేస్తున్న బ్యాంకర్లు....

రైతుల ఖాతాలలో నిల్వ ఉన్న సొమ్మును చెల్లించడానికి బ్యాంకర్లు పలు ఆంక్షలు విధించడం వివాదస్పదమవుతుంది. తమ ఖాతాలలోని డబ్బులను తమకు ఇవ్వడానికి పరిమితులను విధించడం ఏమిటని కొంత మంది రైతులు బ్యాంకు సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. తమ బ్యాంకుకు పై నుంచి నగదు అందకపోవడంతోనే కొరత ఏర్పడిందని బ్యాంకర్లు చేతులెత్తేస్తున్నారు.

రోజుకు లక్ష వరకు ఇవ్వాలి:
ఉరిమళ్ళ రామారావు, వ్యాపారి



బ్యాంకుల ద్వారా డబ్బులు పొందే ఖాతాదారులకు ఒక్కొక్కరికి రోజుకు రూ.లక్ష వరకు అందించాలి. కొన్ని సందర్భాలలో ఏటీఎం కూడా పని చేయకపోవడంతో డబ్బుల కోసం ఇతర ప్రాంతాలలోని ఏటీఎంలకు వెళ్ళాల్సి వస్తుంది. బ్యాంకర్లు రైతులకు, ప్రజలకు ఒక్కొక్కరికి రోజుకు రూ.లక్ష వరకు డ్రా చేసుకునే అవకాశం కల్పించాలి.

నగదు కొరత వల్లే
బోధులరావు ఎస్‌బీఐ మేనేజర్

బ్యాంకులో సరిపడ నగదు లేకపోవడంతోనే ఖాతాదారులకు చెల్లింపుల్లో పరిమితులను విధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్కొక్క ఖాతాదారునికి రోజుకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు అందజేస్తున్నాం. ప్రజలు, వ్యాపారులు, రైతులు బ్యాంకుల్లో డబ్బులను జమ చేయకపోవడంతో నగదు కొరత ఏర్పడుతోంది. ఉన్నతాధికారులకు నివేదించాం. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. నగదు సమస్య పరిష్కారమవుతుంది.



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మన కిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసినవారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा




సామెతలు

- అంత్య నిష్టూరం కన్నా ఆది నిష్టూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



— — దారి కనుక్కోండి



రంగులు వేయండి

పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....


జవాబులు

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS


సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్



బొమ్మ గీయండి



చుక్కలు కలపండి

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు మణుగూరు విద్యార్థులు



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులతో కరస్పాండెంట్

మణుగూరు, డిసెంబర్ 31: పెద్దపల్లి జిల్లా గోదవరిఖనిలో జనవరి 6 నుంచి 8 వరకు జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్, సబ్ జూనియర్ బాలికల వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు మణుగూరు శ్రీ విద్య టెక్నో జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఎంపికయ్యారు. పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలో శ్రీ విద్య జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఎస్‌కె ఆసియాబేగం, బి.ప్రియాంక, జె.తేజస్విని, బి.ప్రియవాణి, ఆర్.ప్రవళిక, సిహెచ్.హర్షితలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రత్యేకంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కరస్పాండెంట్ పి.శంకర్, ప్రిన్సిపాల్ పి.నాగేశ్వరరావులు విద్యార్థినిలను అభినందించారు.

పాలేరు జలాశయంలో మళ్లీ

మొసళ్ల కలకలం



వాట్సప్‌లో వైరల్ అవుతున్న ఫొటో

కూసుమంచి, డిసెంబరు 31: ఖమ్మం జిల్లా పాలేరు జలాశయంలో మళ్లీ మొసళ్ల కలకలంతో మత్స్యకారులు ఆందోళనకు గురయ్యారు. సూర్యాపేట జిల్లా మోతె మండలం అన్నారుగూడెం సమీపంలో పాలేరు జలాశయంలో సుమారు 4.5 అడుగుల మొసలి కనబడటంతో జాలర్లు చంపేసినట్లుగా ఉన్న ఫొటో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఈ విషయం పాలేరు చుట్టుప్రక్కల ప్రచారం జరగడంతో మత్స్యకారులు ఆందోళనకు గురయ్యారు. రెండు నెలలక్రితం పాలేరుకు చెందిన బత్తుల ఉప్పయ్యకు సుమారు 15మొసళ్లు కనిపించిన విషయం వెలుగులోకి వచ్చింది. మళ్లీ ఇప్పుడు మొసలి కనిపించిందంటూ ప్రచారం జరగడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు.

కొత్తగూడెం
పాల్వంచ - లక్ష్మీదేవిపల్లి - చుంచుపల్లి - సుజాతనగర్ - జూలూరుపాడు
ఆంధ్రజ్యోతి 4
సోమవారం
1 జనవరి 2018
www.andhrajyothy.com

మునిసిపల్ కమిషనర్‌గా షఫీఉల్లా..?

పాల్వంచ టౌన్, డిసెంబరు 31: కొత్తగూడెం కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న షఫీఉల్లా పాల్వంచ కమిషనర్‌గా రానున్నట్లు విశ్వసనీయ సమాచారం. పాల్వంచ మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న భాస్కర్‌గౌడ్ రెండు రోజుల క్రితం పదవీ విరమణ చేయడతో ఆ స్థానంలో షఫీఉల్లాను తీసుకువచ్చేందుకు తీవ్రంగా కృషి జరుగుతున్నట్ట తెలిసింది.

అయ్యప్పదీక్ష పవిత్రమైంది..

పాల్వంచ టౌన్, డిసెంబరు 31: అయ్యప్పస్వామి దీక్షలు ఎంతో పవిత్రమైనవనీ మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం బొల్లోరిగూడెంలోని రామాలయం ఆవరణలో అయ్యప్పస్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు, వెంకన్నస్వామి, అజ్మీరా రాందాస్‌స్వామి, రామలింగం, కొత్వాల సత్యనారాయణ, భద్రయ్య పాల్గొన్నారు.

అధికారులను నిలదీసిన వనమా

- ఇంటి స్థలం స్వాధీనానికి అధికారుల యత్నం
- పత్రాలున్నాయన్నా ఒప్పుకోని వైనం
- చర్చించి,నిలువరించిన నాయకులు

కొత్తగూడెంపోస్టాఫీస్‌సెంటరు, డిసెంబరు31: అక్రమంగా..అన్యాయంగా సొంత ఇంటి స్థలాన్ని ప్రభుత్వ స్థలమంటూ స్వాధీనపరుచుకునేందుకు యత్నించిన మునిసిపల్ అధికారులను మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదివారం నిలదీశారు. కొత్తగూడెం-న్యూ గొల్లగూడెంలో నివసిస్తున్న హర్షిత్ రాఠీ ఇంటి స్థలాన్ని ప్రభుత్వ భూమి అంటూ మునిసిపల్ అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకునేందుకు యత్నించారు. స్థలం తనదేనని అన్ని రకాల ధ్రువపత్రాలున్నాయని సదరు యజమాని చెబుతున్నా అధికారులు పట్టించుకోలేదు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న వనమా.. కాంగ్రెస్ కార్యకర్తలతో అక్కడికి చేరుకున్నారు. వీరితో పాటు అఖిలపక్ష నాయకులు చేరుకుని అధికారులను నిలదీశారు. అనంతరం అధికారులతో చర్చించి, స్వాధీన యత్నాన్ని నిలువరించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఎస్కే. సాబీర్‌పాషా, మునిసిపల్ వైస్‌చైర్మన్ రావి రంబాబు, శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొచ్చల మహేష్, కొండేటి అజయ్‌కుమార్, బొందుగుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో చర్చిస్తున్న వనమా, తదితరులు

స్థలాల యజమానులపై వేధింపులు మానుకోవాలి: సీపీఐ

కొత్తగూడెం టౌన్: స్థలాల యజమానులపై వేదింపులు మానుకోవాలని, అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, వ్యాపారాలు, పోరాటాలు సాగించి 373 జీవో సాధించుకున్నామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. 12వేలమంది పట్టాల కోసం దరఖాస్తులు చేసుకోగా ఆరువేలమందికి పట్టాలు జారీఅయ్యాయని, ఇంకా ఏడువేలు పెండింగ్‌లో ఉన్నాయని, దరఖాస్తు చేసుకోని వారు నాలుగు వేలమంది ఉన్నారని, వీరందరికి అవకాశం కల్పించి పట్టాలు ఇవ్వాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో రాజకీయ పక్షాలు పోరాటం చేస్తుంటే.. పట్టాలు ఇవ్వకపోగా స్థలాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తూ స్థల యజమానులను వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, పట్టణ కార్యదర్శి వై. శ్రీనివాసరెడ్డి, మునిసిపల్ సీపీఐ ఫ్లోర్‌లీడరు మునిగడప వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు జమలయ్య, నగేష్, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, చంటి, ప్రసాద్, రవి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలి: టీడీపీ

జూలూరుపాడు, డిసెంబరు 31: ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు తక్షణమే బిల్లులను చెల్లించాలని టీడీపీ మండల అధ్యక్షుడు యల్లంకి కృష్ణయ్య అన్నారు. ఆదివారం జూలూరుపాడులో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో పలు గ్రామాలకు చెందిన 100 మందికి బిల్లులు రాకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. అప్పులు చేసి ఇళ్ళ నిర్మాణాలను లబ్దిదారులు చేపట్టారని, బిల్లులు మంజూరి కాకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక సతమతమౌతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.


కమ్మసేవాసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ దృశ్యం

ఆదర్శంగా నిలవాలి..

పాల్వంచ టౌన్, డిసెంబరు 31: సమాజ అభివృద్ధికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలని ప్రముఖ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు అన్నారు. ఆదివారం కమ్మసంక్షేమ సేవా సంఘ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. సంఘం ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ..అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు సాగాలన్నారు. తద్వారా మంచి సాంప్రదాయాన్ని నెలకొల్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రావూరి నాగేశ్వరరావు, సామినేని కోటేశ్వరరావు, డాక్టర్ రాఘవేందర్‌రావు, కట్టా రామలింగేశ్వరరావు, హరి సత్యనారాయణ, సూర్యదేవర రామారావు, ప్రముఖులు కిలారు నాగేశ్వరరావు, కాపా కృష్ణమోహన్, వివి. రత్నాకర్, సంఘ కమిటీ ఉపాధ్యక్షులు, సభ్యులు కట్ల శ్రీనివాసులు, సీహెచ్‌వీవీ. చలపతిరావు, వంకాయలపాటి మురళీకృష్ణ, అక్కినేని నెహ్రూ, కిలారు పురుషోత్తం, సంక్రాంతి రవి, నర్వనేని చందర్‌రావు, చావా జగన్‌మోహన్‌రావు, వాసిరెడ్డి రామకృష్ణ పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కూనంనేని తదితరులు

పోరాటబాట పట్టాలి..

కొత్తగూడెం టౌన్, డిసెంబరు 31: కుల, చేతివృత్తిదారులు ఐక్యంగా పోరాట బాటపడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కూలీలైన్ బస్తీ వీరభద్రయ్య సంఘం జిల్లా కార్యాలయంలో 2018 సంవత్సర వీరభద్రయ్య సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఓ వృత్తిలేని వీరభద్రయ్య కులస్థుల వెనుకబాటు తనానికి పాలక ప్రభుత్వాలే కారణమన్నారు. సంచార జాతులకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని చెబుతున్న పాలకులు వాటి అమలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. బీసీలకు ప్రత్యేక సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయడంలో ఎందుకు వెనుకాడుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలోసీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే. సాబీర్‌పాషా, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, సీపీఐ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, వై. శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, కౌన్సిలర్లు మునిగడప వెంకటేశ్వర్లు, వై. ఇందిర పాల్గన్నారు.

వేంకటేశ్వర దేవాలయంలో విశేష పూజలు

పాల్వంచ టౌన్, డిసెంబరు 31: పాల్వంచ-నవభారత్‌కొండపై వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మూలవనరులకు నవకలిశ స్నపన అభిషేకాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. విశేషపూజలను జరిపారు. సోమవారం స్వామికి ముత్యాల అలంకరణ సేవ ఉంటుందని, భక్తులు ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొనాలని దేవాలయ అర్చక స్వాములు ఎన్.శేషాచార్యులు, ఎన్. శ్రీనివాస అళాహ సింగరాచార్యులు కోరారు.

నయా జోష్..

- ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు
- దుకాణాల్లో ప్రత్యేక ఆఫర్లు
- రంగులు, కేకులకు గిరాకీ
- కిటకిటలాడిన మద్యం షాపులు

పోస్టాఫీస్‌సెంటరు/సుజాతనగర్,డిసెంబరు 31: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జోష్ నెలకొంది. బేకరీలు, ఫ్యాన్సీ షాపు, గ్రీటింగ్‌షాపు రద్దీగా మారగా..యువతీయువకులు కొనుగోలుకు ఉత్సాహం చూపుతున్నారు. అయా షాపు యజమానులు వివిధఆఫర్లతో వినియోగ దారులను ఆకర్షించారు. 2018రాక సందర్భంగా దేవాలయాలు, చర్చిలు , మసీదులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అదేవిధంగా మద్యం దుకాణాల వద్ద యువత కొనుగోలు చేసేందుకు బారులు


అమ్మకానికి సిద్ధంగా గ్రీటింగ్ కార్డులు

తీరారు. న్యూ ఇయర్ కేక్‌లు హాట్ కేక్‌లయ్యాయి. ముగ్గు రంగల కోనుగోళ్లకు వనితలు ఉత్సాహం చూపారు.

● పరిశుభ్రత, పచ్చదనాన్ని కోరుతూ కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొనాలని విశ్వనాథకాలనీ వాసులు వినూత్నంగా పర్యావరణ పరిరక్షణ తెలిపే 2018 అక్షరాలు రాసి ఆకర్షించారు.

● కొత్తగూడెం ఆంధ్రజ్యోతి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దుద్దుకూరి రామారావు కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ యాడ్ ఆఫీసర్ కందుకూరి వీరబాబు, యాడ్ ఆఫీసర్ రాజా, పాత్రికేయులు గుణ సురేష్, ఆపరేటర్లు శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్లు మల్యాల శేఖర్, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రమేష్, టీవీపీఎస్ సతీష్ పాల్గొన్నారు.

పాల్వంచ టౌన్: పాల్వంచలో నూతన సంవత్సర వేడుకలు అంబురాన్ని అంటాయి. బేకరీల్లో, రంగులు, రెడిమేడ్‌షాపులు, ఫ్యాన్సీ షాపు, పూల షాపుల్లో చిన్నారులు, మహిళలు, యువత కొనుగోలు చేయడానికి వచ్చిన వారితో ఆదివారం మార్కెట్లో సందడి నెల కొంది. శాస్త్రీరోడ్డు, కేఎస్పీ రోడ్డు, నటరాజ్ సెంటర్ ,బీసీఎం రోడ్డు ప్రాంతాలు రద్దీగా మారాయి.

జూలూరుపాడు: మండల వ్యాప్తంగా గ్రామాలలో న్యూ ఈయర్ వేడుకల సందడి మొదలైంది. నూతన సంవత్సరాన్ని స్వాగతించేందుకు ప్రజలు ఘనంగా ఏర్పాట్లు చేశారు. మహిళలు తమ ఇళ్ల ముందు రంగ వల్లులను


పర్యావరణ పచ్చదనంతో శుభాకాంక్షలు

తీర్చిదిద్దేందుకు రంగుల కొనుగోలుకు ఆసక్తి చూపారు. చర్చీలను సర్వాంగ సుంధరంగా తీర్చి దిద్దారు.

● నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని న్యూకాలనీలో సీఎస్ఐ చర్చి వారి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.

కొత్తగూడెం సాంస్కృతికం: కొత్తగూడెం గిరిజన


జూలూరుపాడులో రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు


కొత్తగూడెంలో కొత్త సంవత్సర సందడి..

సాంఘీకసంక్షేమ హస్టల్‌లో గాంధీపథం ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వసతి గృహ విద్యారినులు కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా గాంధీపథం అధ్యక్షుడు చింతలచెర్వు గెర్షోం మాట్లాడుతూ హస్టల్ విద్యార్థులకు సన్నబియ్యం, గుడ్డు, మాంసాహారం తదితర పోషకాహారాన్ని అందించారు. విద్యార్థినులు భవిష్యత్‌లో రాణించాలని ఆకాంక్షించారు. శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. ఉన్నతరంగాల్లో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన వినోదిని, లక్ష్మి, వసంత, వరలక్ష్మి, బాషా, లత, వెంకటమ్మ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు

ఇల్లెందుటౌన్,డిసెంబరు31: వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సింగరేణి పాఠశాల గ్రౌండ్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్యాంబాబు, నరేందర్, కొమరయ్య, పులిసైదులు, ఇందిరా, విమల, ఇమ్మానుయల్, బాలు, భాస్కర్, ఆనంద్, రాజేష్, నరేందర్, భూపాల్ పాల్గొన్నారు.



కోలాహలంగా నూతన సంవత్సర వేడుకలు

ముమ్మరంగా పోలీసుల పెట్రోలింగ్ • జోరుగా మద్యం, మాంసం అమ్మకాలు

ఇల్లెందు,డిసెంబరు31: ఇల్లెందులో న్యూఈయర్ జోష్ నెలకొంది. యువతీ, యువకులు కేరింతలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సరానికి ఆనందోత్సాహాలతో ఘనంగా స్వాగతం పలికేందుకు వివిధ వర్గాల ప్రజలు విందులు, వినోదాలతో భారీగా ఏర్పాట్లు చేశారు. పట్టణంలో మద్యం, చికెన్‌షాపుల్లో అమ్మకాలు జోరుగాసాగాయి. మద్యం విందులతో యువతలో న్యూ ఈయర్ జోష్ కనిపించింది. అదే విధంగా సాంప్రదాయబద్ధంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకునే ప్రజానీకం స్వీట్స్, కూల్‌డ్రింక్‌లు, కేక్‌లు కొనుగోళ్ళు చేస్తూ కనిపించారు. మహిళలు అందమైన రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు రంగురంగుల ముగ్గులు కొనుగోళ్ళు చేశారు. కార్మిక కాలనీల్లో వివిధ బస్తీల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకల కోలాహలం కనిపించింది. వివిధ చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపేందుకు క్రైస్తవ సంఘాలు ఏర్పాట్లు చేశాయి. విద్యుద్దీపాలతో చర్చీలను అలంకరించారు. నూతన సంవత్సర వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం వరకు మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించడంతో యువకుల్లో పెద్దగా ఉత్సాహం కనిపించలేదు. వివిధ కాలనీల్లో, బస్తీల్లో ప్రత్యేకంగా పెట్రోలింగ్ ఏర్పాటు చేసి బృందాలుగా తిరుగుతున్న యువకులను హెచ్చరిస్తూ పెట్రోలింగ్‌లు నిర్వహించారు.



విద్యుత్‌దీపాలతో చర్చీల అలంకరణ



వేడుకలకు ముగ్గుల కొనుగోళ్లు



భారీగా నూతన సంవత్సర కేక్‌ల కొనుగోళ్లు

టీఆర్ఎస్‌తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి

• ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



టీఆర్ఎస్‌లో చేరుతున్న గ్రామస్థులు

ఇల్లెందురూరల్, డిసెంబరు31: టీఆర్ఎస్‌తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చల్ల సముద్రం పంచాయతీ నెహ్రూనగర్‌తండా గ్రామస్థులు టీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే కోరంకనకయ్య సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పోరాడిసాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణాగా తీర్చిదిద్దేందుకు కేసీఆర్ కృషి చేస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలే కల్పనే ధ్యేయంగా కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి రోడ్లు, తాగు,సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏజన్సీలో గిరిజనుల పోడుభూములకు పట్టాలు ఇచ్చేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ తాటిభిక్షం, ఆత్మ కమిటీ చైర్మన్ ముక్తి కృష్ణ, బండారి వెంకన్న, సుదిమళ్ళ సర్పంచ్ చీమలనాగరత్న మ్మ, ఐలు నారాయణ, లంక నాగరాజు, పోటు రవి, గోవింద్, దేవ, కొరిపెల్లి సైదులు, బింగి కృష్ణ, కల్లిస్వామి, ఎండీ. సలీమ్, చుక్కనాగరాజు, అమడగాని భిక్షం, కనకయ్య, బండారి శ్రీను, నాగేశ్వర్‌రావు, ఎండీ. జానీ, ఉరవకొండ ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

కరుణామయ కార్మిక సమస్యలు పరిష్కరించాలి

ఇల్లెందుటౌన్,డిసెంబరు31: ఇల్లెందుఏరియా సింగరేణి జేకే-5 ఓసీ డీ-బ్లాక్ నుంచి సీఎస్పీకి బొగ్గు రవాణా చేస్తున్న కరుణామయ కోల్‌ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు డీ. ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం జేకే-5 ఓసీ డీ-బ్లాక్‌వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరుణామయ ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం కార్మికులకు సరైన వసతులు కల్పించడంలేదని ఆరోపించారు.

గతంలో అనేక మార్లు యూనియన్ ద్వారా నోటీసులు అందించినప్పటికీ స్పందించడంలేదని యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలని కోరారు. లేని యెడల యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాయం వెంకన్న, యాకూబ్‌షావలీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసాద్

బస్సు యాత్రను జయప్రదం చేయాలి

ఇల్లెందురూరల్, డిసెంబరు31: నిరుద్యోగుల సమస్యలపై విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న బస్సుయాత్రను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు హరీష్, సాయి, ప్రవీణ్‌లు కోరారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు లక్ష ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి విస్మరించిందని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతుందనిఆరోపించారు. సోమవారం ఇల్లెందులో జరుగనున్న బస్సుయాత్రను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో అభిమన్యు, సాయి, షాహిద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

కాంగ్రెస్ ఇల్లెందు నియోజక వర్గ నాయకురాలు బానోతు హరిప్రియ

టేకులపల్లి, డిసెంబర్31: గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం నిధులు కేటాయించి ప్రోత్సహించాలని కాంగ్రెస్‌పార్టీ ఇల్లెందు నియోజక వర్గ నాయకురాలు బానోతు హరిప్రియ కోరారు. మండలంలోని బద్దుతండా పంచాయితీ నంద్యాతండాలో రెండురోజులుగా నంద్యాతండా యూత్, టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కిషోర్‌సింగ్, ఎంపీటీసీ సభ్యులు బాదావతు బేబి, క్రీడ కన్వీనర్ రామకృష్ణరాజు, ఉపసర్పంచ్ బిచ్చునాయక్, ఎస్ఎంసీ చైర్మన్ లింగానాయక్, కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి బండ్ల రజనీ, ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు డి.ప్రసాద్, గ్రామ యువకులు పాల్గొన్నారు.



నంద్యాతండాలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

కొత్త ఏడాదిలో మరిన్ని అభివృద్ధి పథకాలు

• ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందురూరల్, డిసెంబరు31 : నూతన సంవత్సరంలో ఇల్లెందు నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పథకాలు సాధిస్తామని, నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకనుగుణంగా అభివృద్ధి కార్యక్రమలను ముందుకు తీసుకెళతానని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. 2017లో జరిగిన మంచిచెడును విశ్లేషిస్తూ 2018ను మరింత అభివృద్ధి నామసంవత్సరంగా తీర్చిదిద్దుతామని ఉద్ఘాటించారు. బయ్యారంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణ పనుల ప్రారంభంతోపాటు నియోజకవర్గంలో మిషన్‌భగీరథ, సీతారామప్రాజెక్ట్ పనులను శీఘ్రగతిన పూర్తిచేయించేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో వివిధ మండలాల్లో డబుల్‌బెడ్‌రూం గృహనిర్మాణాల పనులను పూర్తిచేసి పేదలకు నూతన సంవత్సర కానుకలుగా అందిస్తామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం అన్నివర్గాల ప్రజలకు లాభదాయకంగా, శుభప్రదంగా వుంటుందని శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా నూతన సంవత్సరంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంట్‌ను ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా అందిస్తుందని తెలిపారు.



ఆలయ నిర్మాణ కమిటీ ఏర్పాటు

టేకులపల్లి, డిసెంబర్ 31: మండలంలోని తడికలపూడి పంచాయితీ తావుర్యాతండాలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ కోసం గ్రామమంలో ఎలాంటి ఆలయాలు లేకపోవటంతో ఆలయ నిర్మాణం కోసం గ్రామస్థులు, ఆ గ్రామంలోని ఉద్యోగులు ఆదివారం దేవాలయ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామస్థులు, ఉద్యోగులు కలిసి ఆలయ కమిటీ చైర్మన్‌గా బానోతు శంకర్ నాయక్‌తో పాటు కమిటీని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో తేజావతు పీక్లా నాయక్, రమేష్, మోహన్‌లాల్, బాలు, దాసు, నరేందర్, శంభూ, రామోజీ, రాములు, పూల్‌సింగ్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి	- ఎంసీఏ
లలిత్ కళామందిర్	- 2 కంట్రీస్
శ్రీ సీతారామ	- హలో